రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు: 6281086394 సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 193 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 8 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 193 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 8 THUSDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

## భువనేశ్వరికి రెండు చీరలు కొన్న సీఎం చంద్రబాబు..

## నేతన్నలకు అండగా ఉంటామని హామీ



విజయవాడ: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేనేతకారులకు ఇచ్చిన అన్ని పథకాలనూ వైకాపా సర్కారు రద్దు చేసిందని మండిపడ్డారు.కార్మికుల ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లలో ఉత్పత్తులు పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేశారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు.

**నెలలో ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపు**

"నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేస్తాం. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బీసీలకే ఇచ్చాం. మంత్రివర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. **(మిగతా 3వ పేజీలో)**


# క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు..

## అక్టోబర్ 1నుంచి కొత్త మద్యం విధానం.. ఏపీ క్యాబినెట్ నిర్ణయాలివే..

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. మంత్రివర్గం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు.ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. రెవెన్యూశాఖలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని, క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని తెలిపారు. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వేరాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు తెలిపారు. దేశంలో ఫెర్టిలిటీ రేటు తగ్గుతోందని.. ఏపీలోనూ సంతానోత్పత్తి రేటు తగ్గుదల అంశంపై చర్చ జరిగిందని పేర్కొన్నారు.

**బొమ్మల పిచ్చితో జగన్ రూ.700 కోట్లు వాడేశారు..**

"స్థానిక ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే అనర్హత వేటు నిబంధన ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిబంధన ఎత్తివేసేలా చట్ట సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని పలువురు మంత్రులు సూచించారన్నారు. బొమ్మల పిచ్చితో నాటి సీఎం రూ.700 కోట్లు వాడేశారని మంత్రులు అన్నారని తెలిపారు. మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధించేలా క్యాబినెట్ తీర్మానం చేసింది. వైకాపా ప్రభుత్వం, గతంలో తెదేపా హయాంలో చేపట్టిన మద్యం విధానాలపై చర్చ జరిగింది. ఎక్సైజ్ విధానంలో అక్రమాలకు తావులేకుండా మార్పులు, చేర్పులపైనా చర్చించారు. మత్స్యకారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్న 217 జీవోను రద్దు చేస్తూ కేబినెట్ తీర్మానించాం" అని పార్థసారథి తెలిపారు.



**ఆ పాస్‌పుస్తకాలు వెనక్కి**

"సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి నిర్ణయం తీసుకుంది. జగన్ బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకోనుంది. రీ సర్వేపై క్యాబినెట్‌లో రెవెన్యూశాఖ నోట్ సమర్పించింది. దీనివల్ల తలెత్తిన వివాదాలపైనా చర్చ జరిగింది. గత ప్రభుత్వ విధానం వల్ల రీ-సర్వేపై ఆందోళన ఉందని మంత్రులు తెలిపారు. భూ యజమానుల్లో ఆందోళనతో గ్రామాల్లో వివాదాలు పెరుగుతాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. రీ- సర్వే ప్రక్రియను అబేయెన్స్‌లో పెట్టాలని నిర్ణయించాం" అని తెలిపారు.

**మెడికల్ కాలేజీల్లో పోస్టుల పెంపునకు గ్రీన్ సిగ్నల్**

"నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో నిర్మించిన కొత్త వైద్య కళాశాలల్లో గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా మరో 380 పోస్టులు భర్తీ చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించింది. ఫేజ్- 2కింద పాడేరు, మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లెలో నిర్మించిన వైద్య కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సు ప్రారంభించడానికి చేసిన ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గుజరాత్‌లో ఉన్న పీపీపీ మోడల్‌ను అధ్యయనం చేయాలని సీఎం సంబంధిత శాఖల మంత్రులు, అధికారుల్ని ఆదేశించారు" అని వెల్లడించారు.

**జీవో 40 రద్దు.. సున్నిపెంటకు కేటాయించిన 280 ఎకరాలు వెనక్కి**

"జీవో నంబర్ 40 రద్దు కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మే 11, 2023న జారీ చేసిన జీవో 40 ప్రకారం నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామ పంచాయతీకి కేటాయించిన 280.74 ఎకరాల భూమిని రద్దు చేస్తూ.. దాన్ని తిరిగి నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం. ఈ భూమిని అన్ని చట్టాలను పరిగణనలోకి తీసుకొని శ్రీశైలం దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు వినియోగించుకోవాలని సూచన. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉండటంపై చర్చించాం. రాష్ట్ర భవిష్యత్తులో యువత జనాభా తగ్గిపోనుంది. ఎక్సైజ్‌శాఖలో మెరుగైన విధానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని నిర్ణయించాం" అని మంత్రి పార్థసారథి వివరించారు.

## బీమాపై జీఎస్టీ తొలగింపు డిమాండ్.. నిర్మలా సీతారామన్ సమాధానం



ముంబయి: జీవిత, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలంటూ డిమాండ్లు ఊపందుకున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు.ఈ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమెకు తొలుత లేఖ రాయగా.. తాజాగా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ వేదికగా జీఎస్టీ తొలగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో ఆమె మాట్లాడారు.జీఎస్టీ విధానం అమల్లోకి రాకముందు కూడా బీమా ప్రీమియంలపై పన్ను వసూలు అయ్యేదని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఇదేమీ కొత్త విషయం కాదని, అన్ని రాష్ట్రాల్లో ఇది అమలైందని పేర్కొన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాకా అదే విధానం కొనసాగిందన్నారు. ఇలా వసూలైన జీఎస్టీలో 75 శాతం రాష్ట్రాలకే వెళుతోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారు ఎప్పుడైనా తమ రాష్ట్రాల్లో దీనిపై చర్చించారా? అని ప్రశ్నించారు. ఒకరు లేవనెత్తిన అంశంపై (గడ్కరీనుద్దేశించి).. ఏకంగా 200 మంది ఎంపీలు పార్లమెంట్ వేదికగా అదే పల్లవి అందుకున్నారని ఎద్దేవా చేశారు.

**ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం**

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించిన ఫైనాన్స్ బిల్లు, 2024కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. రియల్ ఎస్టేట్ రంగానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను నిబంధనలను ఈ బిల్లులో సవరించారు. పాత, కొత్త విధానంలో ఏది ప్రయోజనకరమమైతే అది ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. 2024-25 బడ్జెట్‌లో 20 శాతంగా ఉన్న ఎల్‌టీసీజీని 12.5 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ద్రవ్యోల్బణ సూచీ సర్దుబాటును తొలగించారు. రియల్ ఎస్టేట్ రంగం నుంచి వ్యతిరేకత వ్యక్తమైన వేళ.. ఫైనాన్స్ బిల్లులో ఆ మేర సవరణలు చేశారు. మొత్తం 45 సవరణలతో మూజువాణి ఓటుతో బిల్లు లోక్‌సభ ఆమోదం పొందింది. తదుపరి రాజ్యసభలో దీనిపై చర్చిస్తారు. రాజ్యాంగం ప్రకారం.. ద్రవ్య బిల్లులను తిరస్కరించే అధికారం ఎగువ సభకు లేదు. కాబట్టి బిల్లు ఆమోదం పొందడం లాంఛనం కానుంది.

## రాత్రికి రాత్రే బరువు పెరిగింది.. వినేశ్ అనర్హతపై డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు




న్యూఢిల్లీ : ఒలింపిక్స్ లో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా రెజ్లర్‌గా చరిత్ర సృష్టించిన వినేశ్ ఫొగాట్ పై అనూహ్యంగా అనర్హత వేటు పడటం తీవ్ర చర్చనీయా ంశమైంది.కేవలం 100 గ్రాముల అదనపు బరువు కారణంగా ఆమెను పోటీ నుంచి తప్పించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై తాజాగా భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు సంజయ్ సింగ్ స్పందించారు. ఇందులో వినేశ్ తప్పేం లేదంటూ ఆమెకు అండగా నిలిచారు."ఫైనల్‌కు చేరి ఏదో పతకం ఖాయమే అని అనుకున్న సమయంలో ఇలా వినేశ్‌పై అనర్హత వేటు పడటం దురదృష్టకరం. అది కూడా కేవలం అదనపు బరువు కారణంగా భారత్ ఒక పతకం కోల్పోవడం తీవ్ర విచారకరం. అయితే ఈ మొత్తం వ్యవహారంలో వినేశ్ తప్పు చేసినట్లు భావించడం లేదు. రెండు రోజుల పాటు ఆమె బరువు స్థిరంగానే ఉంది. రాత్రికి రాత్రి ఒక్కసారిగా పెరిగిపోయింది. దీనికి కారణమేంటనేది ఆమె కోచ్, న్యూట్రిషనిస్ట్, సహాయక సిబ్బందే వివరణ ఇవ్వాలి. దీనిపై విచారణ జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సంజయ్ సింగ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇక, వినేశ్ వ్యవహారంపై న్యాయపరంగా ముందుకు వెళ్లనున్నట్లు సంజయ్ తెలిపారు. ఇప్పటికే భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు దీనిపై చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, వినేశ్‌కు అన్ని విధాలా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై వినేశ్ సహా స్టార్ రెజ్లర్లు గతేడాది తీవ్ర ఆందోళనలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల తర్వాత రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు నిర్వహించి కొత్త అధ్యక్షుడిగా సంజయ్ సింగ్‌ను ఎన్నుకున్నారు. అయితే, ఆయన బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు కావడంతో సంజయ్ ఎన్నికపైనా రెజ్లర్లు అప్పట్లో అభ్యంతరం వ్యక్తం చేయడం గమనార్హం.

**రూల్స్ అందరికీ ఒకటే..**

అటు వరల్డ్ రెజ్లింగ్ చీఫ్ నేనాడ్ లలోవిక్ కూడా దీనిపై స్పందించారు. "ఆమెకు జరిగింది బాధాకరమే అయినప్పటికీ.. నిబంధనలను మనం గౌరవించాలి. ఆమె కేవలం 100 గ్రాముల బరువు అధికంగానే ఉంది. అయినా రూల్స్ ప్రకారం పోటీలో ఉండేందుకు అనుమతించరు. ఫైనల్‌కు వచ్చిందని చెప్పి ఆమెకు మెడల్ ఇవ్వడం అసాధ్యం. రూల్స్ అందరికీ ఒకటే'' అని లలోవిక్ తెలిపారు.

## వారంలో ఒక్క రోజైనా చేనేత వస్త్రాలు ధరించండి: పవన్ విజ్ఞప్తి



అమరావతి: వారంలో ఒక్కరోజైనా ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. దేశంలో అతిపెద్ద అసంఘటిత ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే రంగాల్లో చేనేత ఒకటి..ఇదొక కళాత్మకమైన పరిశ్రమ అన్నారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి... చేనేత వస్త్రాలకు ప్రతీకలుగా ఉన్నాయని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన చేనేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు."దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపింది. అలాంటి చేనేత రంగానికి జీవంపోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుంది. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహమివ్వాల్సిన అవసరం ఉంది. కొన్నేళ్ల కిందట నేను చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను అని చెప్పాను. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నా ను. అదే విధంగా యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుంది" అన్నారు.

## చేనేత దినోత్సవం.. ప్రధాని మోదీకి తెదేపా ఎంపీ అపురూప కానుక



దిల్లీ: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అపురూప కానుకను అందజేశారు. ప్రధానిగా హ్యాట్రిక్ విజయం సాధించిన మోదీ లఘు చిత్రాన్ని ఓ చేనేత కుటుంబానికి చెందిన దంపతులతో ప్రత్యేకంగా నేయించారు.ఈ కానుకను ప్రధానికి స్వయంగా అందజేశారు. ఎంపీ అప్పలనాయుడు సూచన మేరకు ఈ చిత్రాన్ని విజయనగరం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం లావేరు మండలానికి చెందిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులు జూన్ మొదటి వారం నుంచి 40 రోజుల పాటు శ్రమించి పూర్తి చేశారు. మూడు అడుగుల వెడల్పు, ఆరు అడుగుల పొడవు కలిగిన చేనేత వస్త్రంపై మోదీ చిత్రాన్ని తీర్చిదిద్దారు.బుధవారం స్వయంగా ఎంపీ అప్పలనాయుడు మోదీకి ఈ చిత్రపటాన్ని అందజేయగా.. ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారు. చాలా చాలా ధన్యవాదాలు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం రోజున ఈ కానుక అందుకోవడం ఓ తీయని జ్ఞాపకంగా భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. 40 రోజులపాటు శ్రమించి చేనేత వస్త్రంపై రూపొందించిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులను ప్రధాని అభినందించారని అప్పలనాయుడు తెలిపారు. అంతేకాకుండా పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని కూడా మోదీకి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గురించి మోదీ అడిగారని తెలిపారు. అశోక్ గజపతిరాజు ఎలా ఉన్నారు? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది? అని వాకబు చేశారన్నారు. పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఇవ్వగానే నాలుగైదు పేజీలు తిరగేశారని.. ఆయన ఫొటోలను మోదీ పరిశీలనగా చూశారన్నారు. గుడ్.. గుడ్.. అని ప్రశంసించారని అప్పలనాయుడు తెలిపారు. పీవీజీ రాజు ఒక సామాజిక చైతన్యవేత్త అని ప్రధాని కొనియాడారన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులపై విచారణ.. సీబీఐపై సుప్రీం అసహనం



దిల్లీ: జగన్ అక్రమాస్తుల కేసులపై ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీతో పాటు జగన్ బెయిల్ రద్దు చేసి విచారణ వేగవంతం చేయాలంటూ రఘురామ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి సీబీఐపై అసహనం వ్యక్తం చేసింది.మే 2న సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆరుగురు జడ్జిలు మారిపోవడం, రిటైర్ కావడం జరిగిందని రఘురామ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలు తప్పుంటూ కాలయాపన చేస్తున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా అసహనం వ్యక్తం చేశారు. దీనికి, ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని.. ట్రయల్ ముందుకు సాగకుండా ఇది అడ్డంకిగా మారుతోందని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని.. తమకు ఎలాంటి అడ్డంకి రావడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. సీబీఐ తరఫున వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) రాజు అందుబాటులో లేరని ఇతర న్యాయవాదులు న్యాయమూర్తికి తెలిపారు. అనంతరం ఈ కేసును నవంబర్ 11కు వాయిదా పడింది. ఇలాంటి కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ చేపట్టాలని సూచించారు. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టంచేశారు. అవే సీబీఐకి కూడా వర్తిస్తాయని తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## విషప్రచారపు కోరల్లో...

చేతిలోని కత్తిని మంచికి వాడవచ్చు, చేయాలనుకుంటే చెడు కూడా చేయవచ్చు. మరి, ప్రపంచాన్ని చేతిలోకి తీసుకొచ్చిన స్మార్ట్‌ఫోన్‌నీ, అందులోని సోషల్ మీడియా వేదికల్నీ ఇప్పుడు మనం దేనికి వాడుతున్నట్టు?దాని దుర్వినియోగం, విషప్రచారం తాలూకు విపరిణామాల ఫలితం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ప్రత్యక్షంగా అనుభవిస్తోంది. అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థ, విభిన్న వర్గాల మధ్య అనుమానాలు సహా ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న బ్రిటన్ సోషల్ మీడియా సాక్షిగా తీవ్రతర మితవాద బృందాల అసత్య ప్రచారం వల్ల అల్లర్లు, దహనాలతో అట్టుడుకుతోంది. మనసును కదిలించే ముగ్గురు పసిపిల్లల పాశవిక హత్య కారణంగా వారం క్రితం మొదలైన ఈ హింసాత్మక నిరసనల్ని అదుపు చేయడానికి పాలనా యంత్రాంగం కిందా మీదా అవుతోంది. చివరకు యూకేలో 'అంతర్యుద్ధం అనివార్యం' అంటూ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ లాంటి వాళ్ళు దుందు డుకు వ్యాఖ్యలు చేస్తుంటే, బ్రిటన్ కొత్త ప్రధాని కీర్ స్టార్మర్ ఖండించాల్సిన పరిస్థితి. ఇటీవలే పగ్గాలు పట్టిన లేబర్ పార్టీ ప్రభుత్వానికి తాజా పరిణామాలు సవాలుగా మారాయి. ఇంగ్లండ్ వాయవ్య ప్రాంతంలోని సౌత్‌పోర్ట్‌లో జూలై 29న ఓ డ్యాన్స్ క్లాస్‌లో ముక్కుపచ్చలారని ముగ్గురు చిన్నారులపై ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేసి చంపిన దారుణ సంఘటన చివరకు దేశమంతటా కార్చిచ్చుకు దారి తీయడం నమ్మశక్యం కాని నిజం. దాడి చేసిన వ్యక్తి వలసదారు, మైనారిటీ మతస్థుడు, గత ఏడాదే ఒక చిన్న పడవలో బ్రిటన్‌లో ప్రవేశించాడు అంటూ అంతర్జాలంలో అసత్యాలు ప్రచారమయ్యాయి. అదే అదనుగా వలసదారులకూ, ముస్లిమ్‌లకూ వ్యతిరేకంగా నిరస నలు చేయాలంటూ తీవ్రతర మితవాద బృందాలు సామాజిక మాధ్యమ వేదికలైన 'ఎక్స్' వగైరాల్లో పిలుపునిచ్చాయి. నిజానికి, పిల్లలపై కత్తి దాడికి పాల్పడింది ముస్లిమ్ వలసదారు కాదనీ, రువాండాకు చెందిన తల్లితండ్రులకు జన్మించిన ఓ 17 ఏళ్ళ క్రైస్తవ టీనేజర్ అనీ అధికారులు గుర్తించారు. ఆ పసిపాపల్ని చంపడమే కాక, గతంలోనూ కనీసం పదిసార్లు ఆ కుర్రాడు హత్యాయత్నాలకు పాల్పడి నట్టు పోలీసులు గుర్తించారు. అరెస్టు కూడా చేశారు. అయితే, నిజం ఇంటి గడప దాటే లోపల అబద్ధం ఊరంతా షికారు చేసింది. హంతకుడి గురించి పుకార్లు, విద్వేష నిరసనల పిలుపులు విస్తృతంగా విషాన్ని విరజిమ్మాయి. సోషల్‌మీడియా లోని వివాదాస్పద ఇన్‌ఫ్లుయెన్సర్ల తప్పుడు కథనాలతో మసీదులు, శరణార్థులకు నీడనిచ్చిన హోటళ్ళే లక్ష్యంగా దాడులు సాగాయి. చివరకు గడచిన దశాబ్ద కాలం పైచిలుకుగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఎన్నడెరుగని స్థాయిలో అల్లర్లు, దహనకాండ, లూటీలకు ఆజ్యం పోశాయి. జూలై 30 నుంచి దేశవ్యాప్తంగా సాగుతున్న ఘర్షణల్లో ఇప్పటికి కనీసం 400 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయినా పరిస్థితులు చక్కబడలేదు. చివరకు లండన్‌లోని భారత హైకమిషన్ సైతం బ్రిటన్‌కు వచ్చే భారత జాతీయులు జాగ్రత్తగా ఉండాలని మంగళవారం సూచనలు జారీ చేయాల్సి వచ్చింది. నైజీరియా, మలేసియా, ఇండొనేషియా సహా పలు దేశాలు అదే పని చేశాయి. ప్రపంచమంతటా సత్వర సమాచార, వ్యాఖ్యా ప్రసారానికి ఉపయోగపడాల్సిన వాట్సప్ మొదలు 'ఎక్స్' దాకా సోషల్ మీడియా వేదికలన్నీ తుంటరుల చేతిలో అదుపు లేని ఆయుధాలుగా మారడం విషాదం. వాటిలోని విద్వేషపూరిత అసత్యాలు, రెచ్చేగొట్టే మాటలకు ఎవరు, ఎక్కడ, ఎలా అడ్డుకట్ట వేయగలరో అర్థం కాని పరిస్థితి. బ్రిటన్‌లో సాంకేతిక శాఖ మంత్రి సైతం గూగుల్, ఎక్స్, టిక్‌టాక్, మెటా సంస్థల ప్రతినిధులతో సమావేశమై, అసత్య సమాచారం వ్యాపించకుండా ఆపడంలో ఆ సంస్థల బాధ్యతను మరోసారి నొక్కిచెప్పాల్సి వచ్చింది. అసలు అలాంటి అంశాలను తొలగించే బాధ్యత, భారం ఆ యా సోషల్ మీడియా సంస్థలదేనని బ్రిటన్ సర్కార్ కొంత కాలంగా ఒత్తిడి పెట్టాలని చూస్తోంది. తాజా ఘర్షణలతో ప్రభుత్వం ఆగి, తన వంతుగా తానూ బాధ్యత తీసుకోక తప్పదు. నిజానికి, 'బ్రెగ్జిట్' తర్వాత నుంచి బ్రిటీష సమాజం నిలువునా చీలిపోయింది. ఈ చీలిక లకు మునుపటి కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వాలు హ్రస్వ దృష్టితో అనుసరించిన విధానాలు తోడయ్యే సరికి పెను ప్రభావం పడింది. అన్నీ కలసి తాజా దాడులుగా విస్ఫోటించాయి. ఈ హింసను అదుపు చేసి, శాంతిభద్రతల్ని పునరుద్ధరించడం స్టార్మర్ సర్కారుకు సవాలే. కానీ, తీవ్రతర మితవాదులు రేపుతున్న విద్వేషం, విదేశీయుల పట్ల వైముఖ్యానికి కళ్ళెం వేయడం అసలు సిసలు ఛాలెంజ్. మొత్తం వచ్చిన ఓట్ల రీత్యా బ్రిటన్ తాజా ఎన్నికల్లో తీవ్రతర మితవాద రాజకీయ పార్టీ 'రిఫార్మ్ యూకే' మూడోస్థానంలో నిలిచింది. అంటే, దేశంలోని రాజకీయ, ఆర్థిక అనిశ్చితుల మధ్య దానికి ఆ మేరకు మద్దతుందన్న మాట. అదే సమయంలో పాలనలో మార్పు కోరిన జనం బ్రిటన్ పునర్నిర్మాణ వాగ్దానం చూసి స్టార్మర్‌కు ఓటేశారు. పాత పాలన సమస్యలకు తోడు ప్రస్తుత పరిస్థితుల్లో వలసలు, మితవాద జనాకర్షక విధానాల లాంటి సంక్లిష్ట అంశాలపై ఆయన ఆచితూచి అడుగేయక తప్పదు. చరిత్రలో వలసరాజ్య పాలనకు పేరొందిన బ్రిటన్‌లో ఇప్పుడు వలసదారులపై రచ్చ రేగడమే వైచిత్రి. పొట్ట చేతబట్టుకొని శరణు కోరి వచ్చినవారినే అన్నిటికీ కారణమని నిందించడం, అకారణ శత్రుత్వం వహించడం బ్రిటన్‌కు శోభనివ్వదు. అసత్య కథనాల పట్ల జనచైతన్యంతో పాటు జనజీవన స్రవంతిలో వలసజీవులు కలిసిపోయే విధానాలకు ప్రభుత్వం ప్రాధాన్యమివ్వడం ముఖ్యం. వాటివల్లే అపోహలు, ప్రతికూలభావాలు పోతాయి. విధ్వంసకారులపై కఠిన చర్యలు తీసు కుంటూనే సరైన నాయకత్వం, సహానుభూతితో వ్యవహరించాలి. మతవైరాలకు తావివ్వక న్యాయం, సమానత్వానికి నిలబడడమే ఇప్పుడు బ్రిటన్ మరింత పటిష్ఠంగా ముందుకు నడవడానికి మార్గం.

# ఘంటా కోటేశ్వరమ్మకి అశ్రునివాళులు అర్పించిన నేతలు

రాయల్ జర్నలిజం,(బాపట్ల,)ఆగస్టు 07:బాపట్ల పుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు ఘంటా అంజిబాబు మాతృమూర్తి కోటేశ్వరమ్మహౌ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంజిబాబుహౌకుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రముఖులు. సుదీర్ఘ రాజకీయాల్లో ఉన్న ఘంటా అంజిబాబు కి జన్మనిచ్చి బాపట్ల కు అందించిన మాతృమూర్తి ఘంటా కోటేశ్వరమ్మ కి శతకోటి వందనాలతో కూడిన నివాళులు అర్పిస్తున్నట్లు కర్లపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఘంటా అంజిబాబు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలోహౌమాజీ రాజ్యసభ సభ్యులు జెడి శీలం,మాజీ శాసనసభ్యులు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ,విన్నకోట శ్రీనివాసు,అఖండా ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, మాజీ జడ్పీటీసీ పిట్టు వేణు గోపాల్ రెడ్డి,ఎంపిటిసి,ప్రముఖ న్యాయవాది భోగి రెడ్డి రమేష్ రెడ్డి,తెదేపా సీనియర్ నాయకులు అల్లం గోపి కృష్ణా,గిరిజా రాణి,దోనెపూడి ప్రసన్న,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, మాజీ కౌన్సిలర్ చింతా కిషోర్, బడుగు భరత్ ,రామారావు,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ బడి పిల్లలు హాజరవ్వాలి: జిల్లా కలెక్టర్ ఆదేశం

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 07 : అంగన్వాడి సెంటర్లకు బడిపిల్లలు వంద శాతం హాజరయ్యేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అంగన్వాడి సిబ్బందికి ఆదేశించారు. బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సిడిపిఓలు, సూపర్వైజర్లు, బిపిసి, డి పి సి లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లలో బడిపిల్లలు తప్పకుండా నూరు శాతం హాజరయ్యేటట్లు చూడాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఉండేటట్లు చూడాలన్నారు. చిన్నారులకు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు. చాలామంది పేద పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు వస్తుంటారని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రానికి వచ్చే విధంగా చూపాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులందరికీ మంచి విద్య నేర్పించి వారు బాగా చదువుకునేటట్లు చూడాలన్నారు. ప్రతి ఒక్కరు విద్యావంతులైతేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఆయా మొదలుకుని సూపర్వైజర్ వరకు చిన్నారుల అటెండెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోయినా అటెండెన్స్ వేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రంలో చదివే చిన్నారులందరికీ ఆధార్ కార్డు ఉండటట్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడి కేంద్రాల బలపటానికి ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతోందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి బాధ్యతగా తమ విధులు నిర్వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఎత్తు,బరువు తక్కువగా ఉన్న పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటానికి గల కారణాలను గుర్తించి వారిని వైద్యాధికారి వద్దకు తీసుకెళ్లి బరువు, ఎత్తు తగ్గడానికి గల కారణాలను తెలుసుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రక్తహీనత ఉన్న గర్భిణీలు, బరువు తక్కువ ఉన్న పిల్లల సంఖ్యను జీరో శాతానికి తీసుకురావడానికి తగు జరగా చెప్పటాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ఇకనుంచి మన జిల్లాలో ఒకటి కూడా బాల్య వివాహం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శశికళ, సిడిపి ఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, బిపిసిలు, డిపి సీలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 07 : గత వైకాపా ప్రభుత్వంలో డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసి మా హక్కులను కాలరాశి మాకు సమాంతరంగా ఎండియు వ్యవస్థను తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా 29,500 మంది డీలర్ల పొట్ట కొట్టారని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు చెరుకూరు వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పోలేరమ్మ తల్లి దేవాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చెరుకూరు వెంకటేశ్వరరావు మాటల్డుతూ 2014 ఎలక్షన్ ముందు తమ రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు ఎన్డిఏ కూటమికి మద్దతు పలికి కూటమి విజయానికి కృషి చేశారన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎం.డి.యు వ్యవస్థలో అనేక లోపాలు ఉన్న కారణంగా ఆ వ్యవస్థను రద్దుచేసి రాబోయే కాలంలో మరల డీలర్ల చేత అన్ని సరుకులు పంపిణీ చేయించే విధంగా అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు. ఎన్డిఏ కూటమిలోని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురందరేశ్వరి ఆనాడు మేనిఫెస్టోలో డీలర్ల సమస్యలను పెట్టడం జరిగిందని, దానికి అనుగుణంగా డీలర్లకు మంచి చేయుటకు ప్రభుత్వం అడుగులు వేసేస్తుందన్నారు. ఈరోజు చంద్రబాబు నాయుడు డీలర్లకు మంచి చేయాలని ఆలోచనతో ఈ వ్యవస్థకు ఊపిరి పోస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురందరేశ్వరి, నాదెండ్ల మనోహర్, దివిలీల మాధవరావు కు బాపట్ల జిల్లా రేషన్ డీలర్ల కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు గుంటూరు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. నాగరాజు, ఏ. సురేష్, కె. అంకమ్మ, లక్ష్మీనారాయణ, సుధాకర్, సుబ్బయ్య, జి. దుర్గ తదితర డీలర్లు పాల్గొన్నారు.

# వరి పంటలపై రైతులకు అవగాహణ సదస్సు





రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 07 : వరి వ్యవసాయ యాంత్రీకరణం మీద రైతులకు అవగాహన సదస్సు మరియు ప్రదర్శన నిర్వహించారు. జమ్ములపాలెం గ్రామంలో ప్రాణాధార కార్యాలయంలో మూడు రోజులు వర్క్ షాప్ లో భాగంగా బుధవారం సదస్సు ముగింపు సభను నిర్వహించారు. కార్యక్రమానికి అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ తరఫున డాక్టర్ అశోక్ కుమార్ ఐ.ఆర్.ఆర్.ఐ ఒరిస్సా, పర్యవేషణలో 40 మంది ఒరిస్సా రైతులు,10 మంది చతిస్గడ్ రైతులు అఖిలభారత వరి పరిశోధనా సంస్థ తరఫున డాక్టర్ మహేంద్ర కుమార్ ఐకార్ ఐఐఆర్ఆర్ పరిశోధన సంస్థ హైదరాబాద్, పర్యవేషణలో 10 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. మలేషియా దేశం నుండి ప్రభుత్వం తరఫున డాక్టర్ మహమ్మద్ అరీఫ్ పాల్గొని ప్రాణాదార సంస్థ వారు చేయుచున్న వరి యాంత్రిక విధానంను మలేషియా దేశంలో అమలుపరుచుటకు 6000 వేల ఎకరాల భూమిని ప్రాణాధార వారికి అందజేశామన్నారు. శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి పంటల యాంత్రికరణ ఎలా చేయాలో వివరించారు. అంతర్ సేద్యము,కలుపు నివారణ,బురదలో మరియు పొడి నేలలో ఎద పెట్టుటకు కూలీలు ఖర్చు తగ్గుతుందని వివరించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా నాబార్డ్ మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు, హుస్సేన్, మలేషియా ఎంబిఎస్బి బ్యాంకు సిఈఓ డాక్టర్ రఫీ, తుమ్మల యుగంధర్, కుర్ర పుండరీకాక్షుడు, కారుమంచి ప్రసాద్, నూతలపాటి బాబు, పువ్వాడ బసంత్, రైతులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థత పాటించడం లేదు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 07 : దేశ జనాభాలో అధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థత పాటించడం లేదని ఎంతో బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల విశ్వశాంతి పాఠశాల ప్రాంగణంలో బుధవారం మండల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ కల్పించాలని బిపి మండల్ కమిషన్ సిఫార్సును పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. 27% రిజర్వేషన్ బీసీలకు కేటాయిస్తూ పేర్కొంటున్న చట్టాన్ని అమలు చేయడం లోపభూయిష్ఠంగా ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో ప్రకటించిన.. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ తో బీసీల రిజర్వేషన్ కు గండిపడే అవకాశం ఉందని దానిపై స్పష్టత ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ ఎస్ పి రాజు, యువజన సంఘం అధ్యక్షుడు గోపీనాథ్,నాగుర్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాంసపు విక్రయ దుకాణాలలో నాణ్యతను పరిశుభ్రతను పాటించాలి




రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగష్టు 07 : మండలంలోని మేజర్ పంచాయతీ చెంబకూరు లో మాంసము విక్రయించే దుకాణాలు నిర్వహించే దుకాణదారులకు తమ దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అలాగే మాంసపు వ్యర్థాలను జన సంచార ప్రదేశాలలో వేయారదని పంచాయతీ కార్యదర్శి మునస్వామి నాయక్ దుకాణాదారులకు నోటీసులు జారీచేశారు. బహిరంగ ప్రదేశంలో వేసే వ్యర్తాల వలన కుక్కలు బెడద ఎక్కువైందని వీటివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ వ్యర్థాల వల్ల దుర్వాసన సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే మాంసము పై ఈగలు వాలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో గుండ్లకమ్మ ప్రాజెక్టు 2 గేట్లు ఏర్పాటు



రాయల్ జర్నలిజం ( మద్దిపాడు ) ఆగస్టు 07 : మద్దిపాడు మండలంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా త్వరలోనే మరుమ్మతులకు గురైన 2 గేట్లను ఏర్పాటు చేస్తామని మంత్రులు ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి గొట్టిపాటి రవి ఈ సందర్భంగా విమర్శించారు.

# కారంచేడులో తాగునీటి ఎద్దడి



రాయల్ జర్నలిజం ( కారంచేడు ) ఆగస్టు 07 : చెంతనే కొమ్మమూరు కాలువ ఉన్నా మండల కేంద్రం కారంచేడులో తాగునీటి ఎద్దడి తలెత్తింది. దీంతో తాగునీటికి కొన్ని ప్రాంతాల్లో ప్రజలు కటకటలాడుతున్నారు. సరైన సమయంలో నీరు సరఫరా కాకపోవడంతో ట్యాంకర్ తో నీటిని కొనుగోలు చేసుకుంటున్నామని గ్రామస్థులు తెలుపుతున్నారు. స్థానిక యజ్ఞశాలపేట ప్రాంతంలో బుధవారం కొందరు ట్రాక్టర్ ట్యాంకర్ నీటిని రూ. 2 వేల చొప్పున కొనుగోలుచేసి తమ అవసరాలు తీర్చుకున్నారు.

# తపాలా శాక సేవలను సద్వినియోగం చేసుకోవాలి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 07 : తపాలా శాఖ అందించే వివిధ రకాల పొదుపు ఖాతాలలో డబ్బు దాచుకొని, అధిక ఆదాయాన్ని పొందాలని బాపట్ల హెడ్ పోస్ట్ మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం సిబ్బంది వివిధ రకాల పొదుపు ఖాతాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కరపత్రాలు పంచుతూ, ప్ల కార్డులు చేత పట్టుకొని, పట్టణ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ ఈ ఖాతాలలో ఎలాంటి నష్ట భయం ఉండదని, అంతేకాకుండా ఆదాయపన్ను రాయితీ కూడా లభిస్తుందని తెలిపారు. కనుక ప్రజలందరూ పూర్తి భద్రత కలిగిన తపాలా శాఖ పొదుపు ఖాతాలలో పెట్టుబడులు పెట్టి, విస్తృతమైన ప్రయోజనాలను పొందగలరని వివరించారు. ఈ సేవలన్నీ కూడా పోస్ట్ మన్ మీకు మీ ఇంటి వద్దే అందించడం జరుగుతుందన్నారు. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఫోరం సభ్యుడు డాక్టర్ పి సి సాయిబాబు, అసిస్టెంట్ పోస్టుమాస్టర్లు జిలాని సుజాత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# "రత్నగిరీశా సత్యదేవా " పుస్తకావిష్కరణ

కాకినాడ: ప్రముఖ కవి ర్యాలి ప్రసాద్ అన్నవరం సత్యదేవునిపై రచించిన "రత్నగిరీశా సత్యదేవా" వచన శతక పుస్తకాన్ని ఆదిత్య విశ్వవిద్యాలయ ఉపకులపతి, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి తన కార్యాల యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం పర్వత శ్రేణుల మీద నూట ముప్పై ఏళ్ల క్రితం వెలసిన సత్యనారాయణ స్వామి మహిమాన్వితుడని, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా అలరారుతున్న ఈ ఆలయ మూలవిరాట్టును గురించి ర్యాలి ప్రసాద్ రచించిన ఈ వచన శతకం భక్తి భావంతో నిండినదని పేర్కొన్నారు. కవి ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ వచనముల ప్రక్రియ ద్వారా రచించిన ఈ శతకం సామాన్య పాఠకులు కూడా చదువుకోవచ్చని అన్నా రు.నల్లమిల్లి శేషారెడ్డికి టి.వి 5 ఛానల్ వారు వివిధ రంగాల్లో సేవలందించిన వారికిచ్చే ప్రతిష్ఠాత్మక " బిజినెస్ లీడర్ 2024 – అవార్డు"ప్రకటించిన సందర్భంగా ఆయనను సత్కరించి అభిన ందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడిశెట్టి భాస్కరరెడ్డి,కర్రి వెంకటేష్,కృష్ణమోహన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వినియోగదారులను ఆకర్షించే విధంగా ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి

రాయల్ జర్నలిజం,అనపర్తి : చేనేత రంగంలో ఉన్న అపార అనుభవంతో మనం తయారు చేసే ఉత్పత్తులు మార్కెట్లోని ప్రజలను ఆకర్షించే విధంగా ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవు తాయని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు."జాతీయ చేనేత దినోత్సవం" సందర్భంగా బుధవారం అనపర్తి మండలం పులగుర్త గ్రామంలోని చేనేత పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ చేనేత రంగంలో మనకున్న అపార అనుభవంతో మార్కెట్లోని వినియోగదారులు మన వైపు ఆకర్షించెలా అప్డేట్ అవ్వాలన్నారు. గత కొంతకాలంగా మనం చేస్తున్న డిజైన్స్ కాకు ండా అందుకు భిన్నంగా మెటీరియల్, డిజైన్, కలర్స్ విషయంలో చాలా పోటీ తత్వం అవసరమన్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ కార్పొరేషన్, నేషనల్ హ్యాండ్లూమ్స్ ఆఫ్ డిజైనర్ ద్వారా కొత్త కొత్త డిజైన్స్ నేర్చుకోవాలన్నారు. మనం ఎక్కడ ఉన్న మనం తయారు చేసే ఉత్పత్తులకు మంచి పేరు ఉంటే వినియోగదారు లందరూ మన వైపే ఆకర్షితులవు తారన్నారు. పులగుర్తలో తయారు చేసే చేనేత ఉత్పత్తులను ఆన్లైన్లో పొందు పరచడంతో మంచి గుర్తింపు లభించి వినియోగదారుల విక్రయాలు పెరుగుతాయన్నారు. చేనేత ఉత్పత్తులు వినియోగం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఆ విధంగా మనల్ని మనం ప్రమోట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్స్ రూపకల్పన చేసుకుని అభివృద్ధిహాహా చెందాలనిహా చేనేత కార్మికులకు సూచించారు.హా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చేహా ఆర్ ఎం ఎస్ ఎస్ మరియు ముద్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వివర్స్ కి సూచించారు.స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని చేనేత సొసైటీలను ప్రోత్సహించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పులగుర్త, పందలపాక, పసలపూడి ఎస్టి రాజవరం, పెదపూడి సొసైటీలతో తాను ప్రత్యేకమైన అనుబంధను ఏర్పాటు చేసుకొని సొసైటీల అభివృద్ధికి ముందు కెళుతున్నామన్నారు. 2015 లో పులగుర్త సొసైటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు చేనేత కార్మికులు ఉపాధి పొందు తున్నారన్నారు. పెదపూడి సొసైటీ అభివృద్ధికి భవన నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.జాతీయోద్యమంలో మహాత్మా గాంధీ విదేశీ వస్త్రాల బహిష్కరణ స్వదేశీ వస్త్రాలకు ప్రోత్సాహాన్ని అందించే విధంగా పిలుపునివ్వడం జరిగిందన్నారు. పులగుర్త చేనేత సహకార సంఘ అభివృద్ధికి చెందినటువంటి వీవర్స్ కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలను వివర్స్ కి అందే విధంగా ప్రయత్నిస్తానని శాసన సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పులగుర్త సొసైటీ కార్యదర్శి దంతం శెట్టి వీర వెంకట సత్యనారాయణ తో పాటు పదిమంది చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు లకి చేనేత జౌళి అధికారులు మెమెంటో అందించి సత్కరించారు.తొలుతహా ది పులుగుర్త చేనేత సహకార సంఘ పరిధిలో చేనేత సేవా కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగినటువంటి జాతీయ చేనేత దినోత్సవంను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి ధనుంజయ రావు, చేనేత సేవ కేంద్రం కి చెందిన అలోక్ రంజన్, డెవలప్మెంట్ ఆఫీసర్ జి కృష్ణ భాస్కర్, బి.తవిటి నాయుడు, కే.గంగరాజు, సొసైటీ సెక్రటరీ డి. వీర వెంకట సత్యనారాయణ, రాజు, సంఘ సిబ్బంది పాల్గనారు

# ఏపీఎస్ పిడి సి ఎల్ ,వెబ్సైట్, మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బిల్లులు చెల్లించండి



రాయల్ జర్నలిజం(చెన్నూరు) ఆగస్టు. 7: విద్యుత్ బిల్లులు చెల్లించే గృహ వినియోగదారులు ఏపీఎస్ పిడిసి ఎల్ వెబ్సైట్. మొబైల్ యాప్ ద్వారా నెలవారి బిల్లులు చెల్లిం చాలని విద్యుత్ శాఖ ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు చెన్నూరు విద్యుత్ బిల్లులు చెల్లించే కేంద్రం వద్ద ప్రకటనలు వినియో గదా రుల కోసం అంటించారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం యూపీఐ సర్వీస్ ప్రోవైడర్ల అయినా ఫోన్ పే. పేటీఎం. అమెజాన్ పే. గూగుల్ పే. బ్యాంకుల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు నిలిపివేస్తూ ప్రకటన జారీ చేశారు. ఏపీఎస్ పి డి సి ఎల్ వెబ్సైట్. మొబైల్ యాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని విద్యుత్ బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ ప్రకటన జారీ చేసింది.

# భువనేశ్వరికి రెండు చీరలు కొన్న సీఎం చంద్రబాబు..

(మొదటి పేజీ తరువాయి)

బీసీలు.. ఆది నుంచీ పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేతకారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియంబర్స్ చేస్తాం. నేతన్నలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేలు సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమను కాపాడటం మన బాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నా. చేనేత వస్త్రాలకు ఆన్లైన్ మార్కెటింగ్ను ప్రోత్సహిస్తాం. చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.


**ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం**

"ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి.. నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్లో పెట్టి నిర్ణయాలు చేసి అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు ఐదేళ్లలో ప్రజల భూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారు" అని చంద్రబాబు మండిపడ్డారు.

**చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్‌కు అసెంబ్లీలో తీర్మానం**

చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేస్తాం. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బీసీలకే ఇచ్చాం. మంత్రివర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బీసీలు.. ఆది నుంచీ పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం" అన్నారు."చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేతకారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియంబర్స్ చేస్తాం. నేతన్నలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేలు సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమను కాపాడటం మన బాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నా. చేనేత వస్త్రాలకు ఆన్లైన్ మార్కెటింగ్ను ప్రోత్సహిస్తాం. చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం" అని చంద్రబాబు తెలిపారు."ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి.. నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్లో పెట్టి నిర్ణయాలు చేసి అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు ఐదేళ్లలో ప్రజల భూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారు" అని చంద్రబాబు మండిపడ్డారు.

# రాయచోటి ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ వైద్యం



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 7: రాయచోటి స్థానిక ప్రాంతీయ వైద్యశాల వైద్యులు కార్పొరేట్ వైద్యానికి తీసిపోని విధంగా అరుదైన శస్త్రచికిత్సచేసి రికార్డు సృష్టించారు.ప్రముఖ వైద్యనిపుణులు సీనియర్ సివిల్ సర్జన్ డి.లక్ష్మీప్రసాద్, యమ్.బి.బి. ఎస్, యమ్.ఎస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం కడుపునొప్పితో వైద్యంకోసం ఆసుపత్రికి వచ్చిన ఒక నిరుపేదరోగిని పరీక్షించి,శస్త్రచికిత్స చేయకపోతే ప్రాణాలకే ప్రమాదమని ఒక నిర్ధారణకు వచ్చారు.శస్త్రచికిత్సకోసం బెంగళూరు, మద్రాసు,హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి తనకు ఆర్థిక స్తోమత లేదని గుర్తించిన వైద్యులు తమవద్ద అందుబాటులోగల వైద్య పరికరాలతోనే ఆపరేషన్ చేసి కడుపులోని 12 కణితులను తొలగించి పేదరోగికి ప్రాణదానం చేశారు.తన అనుభవనైపుణ్యంతో అరుదైన శస్త్రచికిత్సను విజయవం తంగా పూర్తి చేసిన డాక్టర్ లక్ష్మీప్ర సాద్ ను తోటి వైద్యులతోబాటు ఆసుపత్రి సిబ్బంది రోగి కుటుంబస భ్యులు ఆయన్ను సత్కరించి అభినందిం చారు.రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సలు సదరు డాక్టర్ నేతృత్వంలో తరచూ జరుగుతూనే ఉండడం విశేషం.

# ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల కరపత్రాలను విడుదల చేసిన సుగవాసి ప్రసాద్ బాబు



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 7 : ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రాలను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మరియు టీ.టీ.డీ మాజీ పాలకమండలి సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు టిడిపి కార్యాలయంలో విడుదల చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమంగా క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం , ప్రశాంతత కలుగుతాయి అన్నారు. క్రీడల వలన విద్యార్థులు ఒత్తిడిని జయించగలుగుతారు అని వారన్నారు. క్రీడలలో రాణించినవారు అన్ని రంగాలలో రాణిస్తారని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ఉపయోగపడే క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కటారు శివ, ఏఐఎస్ఎఫ్ రాయచోటి ఏరియా నాయకులు శ్రీనివాసులు, మురళి, వేణుగోపాల్,సంపత్ పాల్గొన్నారు.

# తెగిన చెరువును పరిశీలించిన దాసరిపల్లి జయ చంద్రారెడ్డి

రాయల్ జర్నలిజం (ములకలచెరువు) ఆగస్టు 7 : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం పిచ్చలవాండ్లపల్లి పంచాయతీ దిగువశీతివారి పల్లి చెరువు తెగిన విషయం తెలిసిన వెంటనే తంబళ్లపల్లి తెలుగుదేశం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి మండల స్థానిక నాయకులతో కలిసి తెగిన చెరువు ఆనవాళ్లను పరిశీలించారు. చెరువు తెగిన తీరు తెన్నుల గురించి ఆయకట్టుదారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 100 ఎకరాల సాగు విస్తీర్ణం కలిగి నిరంతరం పంటలు పండిందుకు అనువుగా ఉన్న చెరువు నీరు రైతులకు చాలా ఉపయోగంగా ఉండేది. ఈ చెరువు తెగడానికి మూల కారణం ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి వారికి సంబంధించిన పి ఎల్ ఆర్ కంపెనీ వాళ్ళు ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం కొరకు చెరువు క్రింది భాగాన ఉన్న మట్టిని పూర్తిస్థాయిలో తీసుకువెళ్లి ప్రాజెక్టు నిర్మాణానికి ఉపయోగించుకున్నారు. అక్కడ వారు మట్టిని తీసుకెళ్లిన దానివల్ల చెరువు పటిష్టత దెబ్బతిని నీరు వచ్చేసరికి బలహీనమై తెగిపోయినది. దీనికి బాధ్యులు ముమ్మాటికి పిఎల్ఆర్ కంపెనీ కాంట్రాక్ట్ సమస్య అనని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం చెరువు తెగిపోవడంతో ఊరిలోనికి రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది ప్రస్తుతం ప్రజలు పక్క ఊరికి పోవాలన్నా ఆరోగ్య కేంద్రాలకు వైద్యం కోసం వెళ్లాలన్న విద్యార్థులు చదువుకునేందుకు వెళ్లాలన్న చాలా ఇబ్బందిగా ఉంది అని ఊరి ప్రజలు వాపోయారు. బాధిత రైతుల గోడు విన్న తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయ గారు ఇక్కడ రైతాంగం ఇప్పుడు జరిగిన నష్టాన్ని గురించి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని అంచనా వేసి



బాధిత రైతులకు నష్టం అందే విధంగా మరియు చెరువు నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు మన జిల్లా నుంచి ఉన్న రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకు తీసుకువెళ్లి పనులను వెంటనే చేపట్టేందుకు తాను అన్ని విధాల మీకు చేదోడు వాదోడుగా ఉంటానని బాధిత రైతాంగానికి హామీ ఇచ్చారు.ఈ సందర్భన కార్యక్రమంలో తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ దాసరిపల్లి జయచంద్రారెడ్డి తో పాటు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త సీడు మల్లికార్జున్ నాయుడు కురబలకోట మండల టిడిపి కన్వీనర్ వైజి సురేంద్ర యాదవ్ దాదం వారి పల్లి సర్పంచ్ డిఆర్ వెంకటరమణారెడ్డి. టిడిపి జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి అయూబ్ పిచ్చల వాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర ఆయకట్టుదారులు రాజారెడ్డి టీవీ శంకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మోహన్ రెడ్డి మధుసూదన రెడ్డి ఏ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హార్సిలీ హిల్స్ లో పర్యాటకం పై ప్రత్యేక దృష్టి




రాయల్ జర్నలిజం (మదనపల్లి) ఆగస్టు 7: బుధవారం ఉదయం మదనపల్లి లోని హార్సిలీ హిల్స్ పర్యాటక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. బి కొత్తకోట మండల ంలోని హార్స్లీ హిల్స్ కు పర్యాటకంలో ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ఈనెల 5న జరిగిన కలెక్టర్ల సదస్సులో పర్యాటక శాఖ పై కలెక్టర్లు అందరూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయన ఆదేశాల మేరకు హార్సిలీ హిల్సును ఒక పర్యాటక హబ్ గా తయారు చేయబోతున్నామన్నారు. హార్సిలీ హిల్స్ లో ఏడు నక్షత్రాల హోటల్ ను ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారు నిర్మాణం చేయుటకు గాను సుమారు 20 ఎకరాల భూమిని పర్యాటక శాఖకు ప్రభుత్వం కేటాయించిం దన్నారు. ఈ నేపథ్యంలో ఈ హోటల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయుటకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు ఈ భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, ఏడి సర్వే జయరాజ్, పాల్గొన్నారు.

# చెన్నూర్‌లో భారీ వర్షం రైతులకు ఊరట

## పెన్నా నదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం



రాయల్ జర్నలిజం(చెన్నూరు)ఆగస్టు. 7: చెన్నూరు మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి 10 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల వరకు మోస్తారు భారీ వర్షం కురిసింది. చెన్నూరు మండల రెవిన్యూ అధికారులు 29.8. మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు చేశారు. రాత్రంతా తేలికపాటి భారీ వర్షం కురవడంతో మండల వ్యాప్తంగా ఖరీఫ్ సాగులో రైతులు సాగుచేసిన మినుము ఇతర పంటలకు వర్షం మేల్ చేకూర్చింది. వర్షం కారణంగా చెన్నూరు లోని భవాని నగర్. కడప కర్నూల్ జాతీయ రహదారిలోని కొత్త రోడ్డు వద్ద రోడ్లలో వర్షపు నీరు నిలిచిపోయింది. దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చెన్నూరు వద్ద పెన్నా నది ఉధృతి పెరిగింది. శ్రీశైలం జలాశయం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి వరద నీరు కుందున్నది కి వదలడంతో కుందూ నది నుంచి ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలో చేరడంతో అక్కడ నుంచి చెన్నూరు మీదుగా దిగవనున్న సోమశిల జలాశయం లోకి నీరు పరుగులు పెడుతుంది. ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలో 9 వేల 400



క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తుండగా కడప కేసీ కెనాల్ కు. చెన్నూరు. బుడ్డాయిపల్లి. ముళ్లపల్లి. కేసి ఉపకాలవలకు 150 క్యూసెక్కుల నీరు కెనాల్ అధికారులు వదులుతున్నారు. చెన్నూరు వద్ద సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు కొండపేట పెన్నా నది వంతెన పై నుంచి నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. అలాగే ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద నీటి ప్రవాహాన్ని కేసీ కెనాల్ అధికారులు పరిశీలిస్తున్నారు.

# దాసరిపల్లి జయచంద్ర రెడ్డిని అడ్డుకున్న ములకలచెరువు పోలీసులు



రాయల్ జర్నలిజం ఆగస్టు 7 (తంబళ్లపల్లి) : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలంలో పోలీసులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జై చంద్ర రెడ్డిని అడ్డుకున్నారు. పెద్ద తిప్ప సముద్రం మండల పరిషత్ కార్యాలయానికి వెళ్తున్నట్టుగా సమాచారం రావడంతో హుటాహుటిన పోలీసు బలగాలు దాసరిపల్లి జై చంద్రారెడ్డి ఇంటిని చుట్టుముట్టారు. పోలీసులతో జై చంద్ర రెడ్డి మాట్లాడుతూ నేను ముదివేడు ప్రాజెక్టు సందర్శనార్థం వెళుతున్నానని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లలేదని స్పష్టం చేశారు. అదే క్రమంలో డిఎస్పి కొండయ్య తో మాట్లాడుతూ వారికి వివరణ తెలిపారు. తర్వాత అక్కడినుండి ముదివేడు ప్రాజెక్టుకు వారి వాహనాలలో వెళ్లడం జరిగింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# పెట్రోల్ అవసరం లేని వాహనాలు వచ్చేస్తున్నాయి: నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ : భారతదేశంలో డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్, హైబ్రిడ్, సీఎన్జీ కార్లు అందుబాటులో ఉన్నాయి. రాబోయే రోజుల్లో 100 శాతం ఇథనాల్‌తో నడిచే కార్లు, ద్విచక్ర వాహనాలను ఉత్పత్తి చేయడానికి ఇండియన్ కంపెనీలు ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నాయని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం తెలిపారు.టయోటా కంపెనీ ఉత్పత్తి చేసిన ఫ్లెక్స్ ఫ్యూయెల్ ఇంజిన్ కలిగిన కారులోనే పార్లమెంటుకు వచ్చిన గడ్కరీ.. మీడియాతో మాట్లాడుతూ.. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ఫ్లెక్స్ ఇంజిన్, యూరో 6 ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉండే మొదటి వాహనం అని ఆయన అన్నారు. ఇది జీరో ఉద్గారాలను ఉత్పత్తి చేస్తుందని ఆయన అన్నారు.టయోటా కంపెనీ ఇటీవల మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో 20,000 కోట్ల రూపాయల పెట్టుబడితో ఫ్లెక్స్ కార్లను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. టాటా, మారుతి సుజుకి కంపెనీలు కూడా 100 శాతం ఇథనాల్ లేదా ఫ్లెక్స్ ఇంజన్ కార్లను ఉత్పత్తి చేసే దిశగా అడుగులు వేస్తోందని ఆయన అన్నారు.టూ వీలర్ విభాగంలో.. బజాజ్, టీవీఎస్, హీరో మోటోకార్ప్ వంటి కంపెనీలు..


ఫ్లెక్స్ ఇంజిన్ బైక్‌లు, స్కూటర్‌లను తయారు చేయనున్నట్లు పేర్కొన్నారు. పెట్రోల్ పంపుల మాదిరిగానే ఇథనాల్ పంపులు కూడా రానున్నాయి. ఇథనాల్ పరిశ్రమ రైతులకు ఒక వరం అని, ఇథనాల్ డిమాండ్ పెరగడంతోపాటు భారతదేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం జరుగుతుందని గడ్కరీ అన్నారు.ఇది పెట్రోల్ దిగుమతులను భారీగా తగ్గిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత వృద్ధి చేయడానికి ఇదొక చక్కని మార్గమని గడ్కరీ అన్నారు. 2023 ఆగస్టులో నితిన్ గడ్కరీ టయోటా కిర్లోస్కర్ మోటార్స్ అభివృద్ధి చేసిన 100 శాతం ఇథనాల్ బీఎస్ 6 కంప్లైంట్ ఎలక్ట్రిఫైడ్ ఫ్లెక్స్-ఫ్యూయల్ కారు నమూనాను ఆవిష్కరించారు. అయితే ఇవి ఎప్పుడు మార్కెట్లోకి వస్తాయనే విషయం మీద ఎటువంటి అధికారిక ప్రకటన అందుబాటులో లేదు.

# పవన్‌కు కొత్త తలనొప్పి.. జనసేన లాడ్జ్ రాజకీయాలు..?




అమరావతి: అంబేద్కర్ కోనసీన జిల్లా రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ స్థానికులకు అందుబాటులో ఉండడం లేదట. వీలైతే నాలుగు మాటలు కుదిరితే కప్ కాఫీ అన్నట్టుగా అప్పుడప్పుడు హైదరాబాద్ టు రాజోలు వచ్చి వెళ్తున్నారట.తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు రాజోలులో అద్దె ఇల్లు కూడా తీసుకోకుండా నడిపిస్తున్నారట. తన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎన్నికలకు ముందే పిఠాపురంలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉండటమే కాకుండా సొంత స్థలం కూడా కొన్నారట.కానీ అదే జనసేనకు చెందిన రాజోలు ఎమ్మెల్యే మాత్రం ఎమ్మెల్యే గిరి అంటే ఏదో ఆశామాషి వ్యవహారంలాగా అనుకుంటున్నారని.... రాజోలు ను పిక్నిక్ స్పాట్ గా చూస్తున్నారు తప్ప ప్రజాసేవ గురించి ఆలోచించడం లేదని నెగిటివ్ టాక్ మొదలైందట. ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ కనీసం ఓ ఇంటిని అద్దెకు తీసుకోకపోగా చుట్టపు చూపుగా వచ్చినప్పుడల్లా స్థానికంగా ఉన్న ఒక లాడ్జిలో మఖాం వేస్తున్నారట. అన్ని వ్యవహారాలను అక్కడి నుంచే చక్కబెడుతున్నారట. చివరికి జనసేన సమావేశాలను సైతం లాడ్జిలోనే పెడుతున్నారు. దీంతో అక్కడికి వెళ్లి సమస్యలను చెప్పుకోవడానికి మహిళలు సిగ్గుపడుతున్నారట.కారణం ఏదైనా మనం ఏంటి లాడ్జికి వెళ్లడం ఏంటని సొంత పార్టీకి చెందిన వీర మహిళలు సైతం సిగ్గుతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమం పేరుతో లాడ్జికి రాలేమంటూ అసలు కార్యక్రమాలకి వెళ్లలేకపోతున్నట్లు తెలుస్తోంది. దానికి బదులు ఓ అద్దె ఇల్లును తీసుకొని ఉంటే ఎవరికి ఇబ్బంది ఉండదు కదా అనే వాక్యాలు జనసేన వర్గాల్లోనే వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ప్రజా ప్రతినిధి అయినాక కూడా అతనికి అధికార పోకడకు పోకుండా లాడ్జిలో కూర్చొని ఆదేశాలు ఇస్తుంటారు తప్ప క్షేత్రస్థాయిలో పర్యటనలు జరపడం లేదన్న విమర్శలు పెరుగుతున్నాయి.రాజోలు ప్రజలకు రెండు నెలలకే ఈ లాడ్జి రాజకీయాలు విసుగు పుట్టిస్తున్నాయన్న టాక్ వినిపిస్తోంది. జనసేన, జనవాణి రాష్ట్ర కోఆర్డినేటర్ గా పనిచేసిన వరప్రసాద్ ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఇలా ప్రవర్తిస్తున్నారన్న చర్చ పార్టీలో జరుగుతోందట. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మిగిలిన జనసేన ఎమ్మెల్యేలు అంతా ఎంతో చురుగ్గా పనిచేస్తున్నారట. వారితో పోల్చుకుంటే రాజోలు ఎమ్మెల్యే వెనుక పడ్డారన్నది లోకల్ సర్కిల్స్ లో వినిపిస్తున్న మాట.

# చంద్రశేఖర్ రెడ్డీ.. నోరు అదుపులో పెట్టుకో: ఏపీ ఉద్యోగ సంఘాల నేతల హెచ్చరిక




అమరావతి: కూటమి ప్రభుత్వంపై ఏపీ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉద్యోగ సంఘాల నేతలు తప్పుబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాకముందే చంద్రశేఖరెడ్డి ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఐదేళ్ల పాటు జీతాలు, వేతనాలు సకాలంలో ఇవ్వకుండా గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బందులు పెట్టిందని, ఆ ప్రభుత్వంలో సలహాదారుడిగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డి ఆనాడు జగన్‌తో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. చంద్రశేఖర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఉద్యోగులకు అన్యాయం జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు శివారెడ్డి ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జీతాలు ఇవ్వని జగన్‌తో ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీనే జీతాలు పడుతున్నాయని చెప్పారు. ఉద్యోగుల కష్టనష్టాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో తమ వంతు సహకారం ఉంటుందని చెప్పారు. "వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో ఉపాధ్యాయులపై ఎన్నో కేసులు పెట్టారు. రివర్స్ పీఆర్సీ వేసి ఉద్యోగులకు అన్యాయం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు గౌరవం లభిస్తోంది" అని ఏపీ ఎన్జీవో నేత విద్యాసాగర్ అన్నారు.

# రోడ్డు, నది లేదు.. కానీ బ్రిడ్జి నిర్మాణం! గ్రామస్తుల ఆగ్రహం.. ఎక్కడంటే?



అమరావతి : బీహార్ రాష్ట్రంలో ఇటీవల వంతెనలు కూలిన ఘటనలు మరువక ముందే మరో ఆసక్తికర వంతెన కథ వెలుగులోకి వచ్చింది. అరారియాలో జిల్లా రాణిగంజ్ బ్లాక్ పరిధిలోని పర్మానంద్‌పూర్ గ్రామంలో గ్రామీణ పనుల విభాగం ఆరు నెలల క్రితం వంతెనను ఓ వంతెన నిర్మించారు.అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే రోడ్డు కనెక్టివిటీ లేని వ్యవసాయ భూమిలో వంతెనను నిర్మించారు. దీంతో నదిపై కాకుండా పొలం మధ్యలో ఎలా నిర్మిస్తారని గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ వంతెన నిర్మాణంలో అవినీతి జరిగిందని గ్రామస్తులు చెబుతున్నారు. నదిలో కాకుండా ప్రైవేటు భూమిలో వంతెన నిర్మించారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే రోడ్డు లేదు, నది కూడా లేని స్థలంలో వంతెన నిర్మాణం చేశారని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అరారియా జిల్లా మేజిస్ట్రేట్ ఇనాయత్ ఖాన్ తాజాగా విచారణకు ఆదేశించారు. ఓ నిపుణుల బృందం వంతెన నిర్మాణ స్థలాన్ని సందర్శిస్తోంది. నివేదిక అందిన తర్వాత నిజమని తేలితే ఇంజనీర్లతో సహా అధికారులపై చర్యలు తీసుకుంటామని ఇనాయత్ ఖాన్ తెలిపారు.కాగా, ముఖ్యమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద ఇది నిర్మించబడిందని, ఇది బ్రిడ్జి కాదని, బ్రిడ్జి అవసరాలకు, కింద జలమార్గాల నిర్వహణకు ఉపయోగించే 'బాక్స్ కల్వర్ట్' అని గ్రామీణ పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మనోజ్ కుమార్ చెబుతున్నారు. "కొందరు గ్రామస్తులు కాంట్రాక్టర్ నుంచి డబ్బు డిమాండ్ చేశారు.. అతను ఇవ్వకపోవడంతో, వారు దాని కల్పిత ఫోటోను సోషల్ మీడియాలో పెట్టారని ఆయన ఆరోపించారు.

# భారత్ వైపు బంగ్లా ఎయిర్ క్రాఫ్ట్.. యుద్ధ విమానం దింపిన ఇండియన్ ఆర్మీ



న్యూఢిల్లీ : పొరుగు దేశం బంగ్లాదేశ్లో ప్రస్తుత పరిస్థితి నేపథ్యంలో భారత గగనతలంలోకి ఆ దేశానికి చెందిన ఎయిర్ క్రాఫ్ట్ ప్రవేశించడం తీవ్ర కలకలం రేపుతుంది. బంగ్లాదేశ్ వాయుసేనకు చెందిన సీ-130 ఎయిర్ క్రాఫ్ట్ భారత గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అలర్ట్ అయింది.పరిస్థితిని పరిశీలించేందుకు వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానాన్ని పంపించింది.ఈ యుద్ధ విమానం.. బంగ్లాదేశ్ ఎయిర్ క్రాఫ్ట్ తిరిగి ఆ దేశ ఎయిర్ స్పేస్ లోకి వెళ్లే వరకు ఓ కన్నేసి ఉంచినట్లు చెప్పారు. బంగ్లాదేశ్లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో భారత్లో ఎలాంటి పరిస్థితి తలెత్తినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భారత వాయుసేన వర్గాలు వెల్లడించాయి.రిజర్వే షన్ల అమలు కోసం బంగ్లాదేశ్ అంతటా చెలరేగిన ఆందోళనలు హింసాత్మకంగా మారిపోవడంతో.. ప్రధాన మంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. పాలనా పగ్గాలను అక్కడి ఆర్మీ చేపట్టింది. ప్రస్తుతం బంగ్లా దేశానికి విమాన సేవలతో పాటు రైల్వే సేవలను కూడా భారత ప్రభుత్వం నిలిపివేసింది.

# మా వాళ్లను నేను కూడా ఆపలేను.. వైఎస్ జగన్

అమరావతి :ఏపీ ప్రభుత్వంపై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. విజయవాడలోని సన్‌రైజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ నాయకులను జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్.. ఏపీలో అరాచక పాలన సాగుతోందన్నారు. వైసీపీ నేతలపై ఇష్టానుసారం దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. దాడులు చేసి ఏం సాధిస్తున్నారన్న వైఎస్ జగన్..ఇలాంటి వాటితో ఎవరూ భయపడరని అన్నారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్న వైఎస్ జగన్.. చంద్రబాబు గ్రాఫ్ వేగంగా పడిపోతోందని అన్నారు. పాలనపై ఫోకస్ చేయకుండా దాడులు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.ఇలాంటి ప్రతీకార రాజకీయాలు మంచివి కాదన్న వైఎస్ జగన్.. వీటిపై చంద్రబాబు ఓసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలపై దాడులు చెడు సంప్రదాయమన్న వైఎస్ జగన్.. ఇవి ఇలాగే కొనసాగితే చాలా నష్టపోతారని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ వాళ్లను ఆపడం తన తరం కూడా కాదంటూ వైఎస్ జగన్ హెచ్చరించారు.

# ఆ ఖాతాలకే మినిమం బ్యాలన్స్ పెనాల్టీలు: నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి జన్‌ధన్ ఖాతాలు, పేదలకు చెందిన సేవింగ్స్ ఖాతాలలో మినిమం బ్యాలన్స్ ఉంచాల్సిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు.తమ బ్యాంకు ఖాతాలలో తగిన మొత్తంలో బ్యాలన్స్ తప్పనిసరిగా ఉంచాల్సిన ఖాతాదారులు ఆ నిబంధనను పాటించనప్పుడే వారికి బ్యాంకులు పెనాల్టీలు విధిస్తాయని రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సమాధానమిచ్చారు.మినిమం బ్యాలన్స్ పాటించని ఖాతాదారుల నుంచి గత ఐదేళ్లలో రూ. 8,500 కోట్లు పెనాల్టీలుగా బ్యాంకులు వసూలు చేసినట్లు వచ్చిన వార్తలపై అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ మినిమం బ్యాలన్స్ అన్న నిబంధన జన్ ధన్ ఖాతాలకు, పేదలకు సంబంధించిన మౌలిక ఖాతాలకు వర్తించదని స్పష్టం చేశారు. 2024 ఆర్థిక సంవత్సరంలో నెలసరి మినిమం బ్యాలన్స్ పాటింసా?తాదారుల నుంచి రూ. 2,331 కోట్లను పెనాల్టీలుగా బ్యాంకులు వసూలు చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు.

# మళ్లీ మళ్లీ ఇలాంటి ఛాన్స్ రాదు.. భారీగా పడిపోయిన గోల్డ్ రేటు త్వరపడండి



అమరావతి : పసిడి ప్రియులకు ఇది పండగలాంటి వార్తే అని చెప్పవచ్చు. గత కొన్ని రోజులుగా దేశీయ బులియన్ మార్కెట్‌లో భారీగా దిగి వస్తోన్న బంగారం ధర.. నేడు మరింతగా పడిపోయింది.అలానే వెండి రేటు కూడా. అమెరికాలో ఆర్థిక మాద్యం భయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్త పరిస్థితులతో దేశీయ స్టాక్ మార్కెట్ల భారీగా పడిపోతున్న క్రమంలో ఆ ప్రభావం పసిడి పెట్టుబడిదారులపై పడింది. దీంతో గ్లోబల్ గోల్డ్ ఇన్వెస్టర్లు అమ్మకాలు చేపట్టారు. దాంతో పసిడి రేటు భారీగా దిగి వచ్చింది. ప్రస్తుతం దేశంలో పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. అలానే శ్రావణమాసం వచ్చేసింది. సరిగ్గా ఇదే సమయంలో బంగారం ధరలు భారీగా దిగివస్తుండడం సంతోషకర పరిణామం అని.. ఇది ఇలానే కొనసాగితే.. బంగారం కొనుగోళ్లు దిగి వస్తాయిని బులియన్ మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి నేడు దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఎంత దిగి వచ్చాయో ఒకసారి చూడండి.బుధవారం నాడు హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఇవాళ భాగ్యనగరంలో ఆభరణాల తయారీకి వినియోగించే 22 క్యారెట్ గోల్డ్ పది గ్రాముల రేటు 800 రూపాయల మేర దిగి వచ్చింది. దాంతో ఇవాళ హైదరాబాద్‌లో 22 క్యారెట్ పసిడి 10 గ్రాముల రేటు రూ. 63,900 వద్దకు దిగివచ్చింది. అలానే 24 క్యారెట్ స్వచ్ఛమైన బంగారం రేటు కూడా భారీగా పడిపోయింది. 10 గ్రాముల మీద రూ. 870 మేర దిగి వచ్చి రూ. 69,710 వద్ద అమ్ముడవుతోంది.అలానే నేడు ఢిల్లీ మార్కెట్‌లో కూడా పసిడి రేటు భారీగా దిగి వచ్చింది. నేడు హస్తినలో 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాముల మీద రూ. 800 మేర పడిపోయి రూ. 64,050 వద్ద అమ్ముడవుతోంది. ఇక 24 క్యారెట్ ప్యూర్ గోల్డ్ పది గ్రాముల ధర రూ. 870 మేర తగ్గి రూ. 69,860 వద్దకు దిగివచ్చింది.

**3500 దిగి వచ్చిన వెండి రేటు**

ఇక నేడు బంగారంతో పాటు వెండి రేట్లు ఒక్కసారిగా పడిపోయాయి. ఇవాళ హైదరాబాద్ మార్కెట్‌లో వెండి ధర కిలో మీద ఏకంగా రూ.3500 మేర దిగివచ్చింది. దాంతో నేడు భాగ్యనగరంలో కిలో వెండి ధర రూ. 87,500 వద్దకు పడిపోయింది. ఇక ఢిల్లీ మార్కెట్లో చూసుకుంటే.. సిల్వర్ రేటు కిలో మీద రూ. 3500 మేర తగ్గి రూ. 82,500 వద్దకు దిగివచ్చింది. గోల్డ్, సిల్వర్ రేట్లలో జీఎస్టీ, టీసీఎస్ సహా ఏ ట్యాక్సులు కలపలేదు. ప్రాంతాలను బట్టి పన్నులు మారుతుంటాయి. కొనుగోలు చేసే ముందే ధరలు తెలుసుకోవడం మంచిది.

# టీఆర్ఎస్ ఇక లేదు బిజెపిలో విలీనం.?



హైదరాబాద్ : తెలంగాణా రాజకీయాల్లో ఇక తెరాస అనే మాట వినపడదా? కేసీఆర్ ఇక తెలంగాణా నాయకుడు కాదా? ఆయనను బిజెపి తనలో కలుపుకోవడానికి రంగం సిద్ధం చేసిందా? అంటే అవుననే సమాధానం వినపడుతోంది.తాజాగా ఆర్ టీవీ బయట పెట్టిన ఒక్క కథనం తెలంగాణాలోనే కాదు దేశ రాజకీయాల్లో సంచలనం అవుతోంది. భారతీయ జనతా పార్టీలో భారత రాష్ట్ర సమితిని కలిపేస్తున్నారు. కవితను, తనను కాపాడుకోవడానికి కెసిఆర్ చేస్తున్న రాజకీయమే ఇది అంటూ ఆర్ టీవీ స్పష్టంగా చెప్పింది.లిక్కర్ స్కాం లో కవితను అరెస్ట్ చేసిన దగ్గర నుంచి కెసిఆర్ ఒకరకంగా నరకం చూస్తున్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎం అవ్వడమే జీర్ణించుకోలేని కెసిఆర్ కు కవిత అరెస్ట్ తో పాటుగా తనను కూడా అరెస్ట్ చేయవచ్చు అనే వార్తలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పుడు తనను కాపాడుకోవాలి అలాగే కవితను బయటకు తీసుకు రావాలి అంటే బీజేపి తో మాత్రమే సాధ్యం అవుతుంది. అందుకే కెసిఆర్ నానా కష్టాలు పడుతున్నారు. ఏకంగా బిజెపితో విలీనం అనే మాట మాట్లాడినట్టుగా తెలుస్తోంది.కేంద్రంలో బిజెపితో సఖ్యతగా ఉన్న పార్టీల కోసం కెసిఆర్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవి అన్నీ కాకుండా ఏకంగా బిజెపి తో వెళ్తే కేటిఆర్ కూడా సీఎం కావొచ్చు అనే భావనలోనే కెసిఆర్ ఉన్నారు. ఇప్పుడు రేవంత్ తన దూకుడుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని కాంగ్రెస్ లో చేర్చుకుని అసలు సభలో బలం లేకుండా చేసే అవకాశం ఉంది. అందుకే ఆలస్యం చేయకుండా వెంటనే బీఆర్ఎస్ ను బిజెపిలో కలిపేసి తాను రాజ్యసభ తీసుకుంటే రాష్ట్రంలో రేవంత్ ను అన్ని విధాలుగా ఇబ్బంది పెట్టవచ్చు అని కెసిఆర్ భావిస్తున్నారు.నలుగురు రాజ్యసభ ఎంపీ పదవులు తనకు ఇవ్వాలని కెసిఆర్ అడిగినట్టు సమాచారం. ఇదే సమయంలో కవిత కోవర్ట్ గా మారి కేజ్రివాల్ నే ప్రధాన దోషిగా చేసి తాను అప్రూవర్ గా మారితే బెయిల్ రావడమే కాకుండా రాష్ట్రంలో తన తండ్రికి, సోదరుడుకి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని బిజెపి ఒప్పించే ప్రయత్నం చేస్తుంది. అయితే దీనికి కవిత అంగీకరించకపోవడం తో కేటిఆర్, హరీష్ రంగంలోకి దిగి నేడు రాత్రి ఆమెతో సమావేశం అయ్యే ప్రయత్నం చేస్తున్నారట. మరి ఏం జరగబోతుంది ఏంటీ అనేది త్వరలో స్పష్టత రానుంది. బీఆర్ఎస్ విలీనం జరిగితే మాత్రం కేటిఆర్ వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి కానున్నారు.

# ఏపీ డ్రైవర్లను వద్దనడం కరెక్ట్ కాదు.. ఉప ముఖ్యమంత్రి పవన్



అమరావతి : హైదరాబాద్‌లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ క్యాబ్ డ్రైవర్లను అడ్డుకోవడంపై ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండూ ఒక్కటేనన్న భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు.ఆంధ్రప్రదేశ్ క్యాబ్ డ్రైవర్లను అడ్డుకోవడం వల్ల దాదాపు 2 వేల కుటుంబాలు ప్రమాదంలో ఉన్నాయని, తెలంగాణ క్యాబ్ డ్రైవర్ల సోదరులు తమ భృతి విషయంలో సానుకూలంగా స్పందించి సహకరించాలని పవన్ కళ్యాణ్ కోరారు.హైదరాబాద్ లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ క్యాబ్ డ్రైవర్లను అడ్డుకుంటున్నారని, దీంతో అక్కడ బతకలేకపోతున్నామని వందలాది క్యాబ్ డ్రైవర్లు తమ సమస్యను చెప్పేందుకు మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ పదవీకాలం ముగిసిందని, హైదరాబాద్ వదిలి వెళ్లాలని అధికారులు, క్యాబ్ డ్రైవర్లు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారి ఫిర్యాదును విన్న పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ%ొ% "ఆంధ్రప్రదేశ్ రాజధాని పనులు త్వరలోనే మొదలవుతాయి. మళ్లీ కార్యకలాపాలు మొదలు కానున్నాయి. ఇక్కడ కూడా తగిన అవకాశాలు పెరుగుతాయి. ఉమ్మడి రాజధాని గడువుకాలం అయిపోగానే ఆంధ్రప్రదేశ్ క్యాబ్ లు హైదరాబాద్ లో ఉండకూడదని అడ్డుకోవడం సబబు కాదు. 2 వేల కుటుంబాల వేదన దీనిలో దాగుంది. మానవత దృక్పధంతో తెలంగాణ ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకుంటాం. అక్కడి క్యాబ్ డ్రైవర్ కార్మికులు సైతం ఆంధ్రప్రదేశ్ కు చెందిన తోటి డ్రైవర్లకు తగు విధంగా స్పందించాలి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు తగు విధంగా సహకారం అందించుకోవాల్సిన అవసరం ఉంది." అని అన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎట్టకేలకు మారనున్న దొనకొండ జాతకం !




అమరావతి :ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని దొనకొండ ప్రాంతం గత పదేళ్లుగా ఎప్పుడూ ప్రచారంలోనే ఉంది కానీ ఆ ప్రాంతం అదృష్టం మారడం లేదు. పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటం.ఎయిర్ స్ట్రిప్ ఉండటంతో అక్కడ పారిశ్రామిక విప్లవం వస్తుందని అనుకున్నారు. అసలు మొదట రాజధానిని అక్కడే పెడతారని అనుకున్నారు. రాజధాని ప్రచారంతో దొనకొండ చుట్టుపక్కల భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. కానీ రాజధాని రాలేదు. అయితే వచ్చిన ప్రభుత్వం దొనకొండను పారిశ్రామిక ప్రాంతం చేయాలని అనుకుంది. కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ సారి ముఖ్యమంత్రి చంద్రబాబు దొనకొండ రాత మార్చాలని డిసైడయ్యారు. కొతత్గా ఆ ప్రాంతాల్లో పారిశ్రామిక్ క్లస్టర్ ఏర్పాటు చేయనన్నారు. దొనకొండను పారిశ్రామిక ప్రాంతం చేస్తామని వచ్చే అన్ని ప్రభుత్వాలు చెబుతూంటాయి. గత ప్రభుత్వాల్లో దొనకొండ మండలం రామక్కపల్లిలోని 44 ఎకరాల్లో చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ఏపీఐఐసీ 268 ప్లాట్లుగా చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇస్తామని చెప్పి ఆన్‌లైన్?లో దరఖాస్తులు ఆహ్వానించి.. 210 ప్లాట్ల కేటాయింపులు జరిపింది. పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా మౌలిక వసతుల కల్పనకు 6 కోట్ల రూపాయల నిధులు సైతం మంజూరయ్యాయి. కానీ రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఇక దొనకొండ జాతకం మారదా అనుకున్నారు. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక మళ్లీ ఆశలు చిగురించాయి. కేంద్ర వవిమానయాన మంత్రిగా రామ్మోహన్ ఉండటంతో దొనకొండ విమానాశ్రయానికి మళ్లీ మంచి రోజులు వస్తాయని అనుకుంటున్నారు. దీనికి సంబంధించిన అంతర్గత ప్రక్రియ ప్రారంభమయింది. దొనకొండలో డిఫెన్స్ క్లస్టర్ కోసం గతంలో అధికారులు, కేంద్ర బృందాలు సర్వేలు చేశాయి. దొనకొండపై రాష్ట్ర పరిశ్రమల శాఖ నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు పంపడంతో పాటు పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీ సర్కార్ తెలిపింది. దొనకొండలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి వేల ఎకరాల్లో ఉండటం, అనువైన ప్రాంతంగా కావడంతో క్లస్టర్ ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నట్లు ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. డిఫెన్స్ క్లస్టర్ ఏర్పడినట్లైతే రక్షణరంగ ఉత్పత్తుల తయారీ సంస్థలు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, ఇతర ఏరో స్పేస్ పరిశ్రమలు అక్కడ తమ యూనిట్లను ఏర్పాటు చేస్తాయి. దొనకొండకు అతిచేరువలో ఉన్న కృష్ణపట్నం, రామాయపట్నం చెన్నై పోర్టుల నుంచి ఎగుమతి, దిగుమతులకు మంచి అవకాశాలున్నాయి. ఎలా చూసినా దొనకొండ ప్రాంతాన్ని ఇక ఏ ప్రభుత్వమూ నిర్లక్ష్యం చేయలేదని ఆ ప్రాంతం .. పారిశ్రామికంగా ఎదగడం ఖాయమన్న వాదన వినిపిస్తోంది. సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే వచ్చే ఐదేళ్లలలో దొనకొండ అత్యంత విలువైన పారిశ్రామిక ప్రాంతంగా మారే అవకాశంఉంది.

# ఏపీని వదిలి పోలేనంటున్న బంగాళాఖాతం.. వారికి తీవ్ర హెచ్చరిక!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేస్తుంది వాతావరణ శాఖ. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే ఐదు రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. దక్షిణాది రాష్ట్రాలలో నైరుతి రుతుపవనాలు, కేరళ తీరంలో కొనసాగుతున్న ద్రోణి, అలాగే అరేబియా సముద్రంలో తుఫాను ప్రభావంతో ఏపీలో రాబోయే ఐదు రోజులపాటు అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ముఖ్యంగా కోస్తాంధ్రలోని కొన్ని ప్రాంతాలలో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఇక ఈరోజు ఉత్తరకోస్తాలోని కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెబుతున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కృష్ణ, బాపట్ల తదితర జిల్లాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గంటకి 30నుంచి 40కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఈరోజు కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, చిత్తూరు, గుంటూరు, తిరుపతి, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య , కడప జిల్లాలలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# అమరావతి నిర్మాణంలో కీలక పరిణామం..!



అమరావతి : ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమరావతిలో నిర్మాణాల పైన ఐఐటీ నిపుణులు అధ్యయనం చేసారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం భవిష్యత్ నిర్ణయాలు తీసుకోనుంది. ఇదే సమయంలో రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. వీటిని తొలగించటానికి సీఆర్‌డీఏ అధికారులు రూ.36.50 కోట్లతో టెండర్లు పిలవాల్సి వచ్చింది. టెండర్లను ఇటీవలే ఖరారు చేశారు.

**తొలి అడుగు :** అమరావతిలో తొలి అడుగు పడింది. త్రి నారాయణ పూజ చేసి మరీ జంగిల్ క్లియరెన్స్ పనులను స్వయంగా మొదలుపెట్టారు. దీంతో వాటిని శుభ్రం చేసే పనులు ఈరోజు నుంచి మొదలయ్యాయి. మొత్తం 58 వేల ఎకరాల్లో ఉన్న తుమ్మ చెట్లు, ముళ్ల కంపలను నెలరోజుల్లోగా తొలగించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దీని ద్వారా భూములు కేటాయించిన వారికి తమ స్థలంపై అవగాహన వస్తుందన్న మంత్రి నారాయణ తెలిపారు. రాజధానిలో ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణాలు జరిపే చోట, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రా జోన్లు, ట్రంక్ ఇన్‌ఫ్రా ప్రాంతాల్లో దట్టంగా అడవిలా పెరిగిపోయిన చెట్లను, ముళ్ల కంపలను తొలగించనున్నారు.

**పనులు ప్రారంభం :** అయిదేళ్ల కాలంగా అమరావతిలో ఎలాంటి పనులు చేపట్టకపోవటంతో జంగిల్ దట్టంగా జంగిల్ పేరుకుపోయింది. ప్రస్తుతం అమరావతిలో పిచ్చి చెట్లు, కంపలు పెరిగిపోయి కనీసం వేసిన సీసీ రోడ్లు కూడా కనిపించే పరిస్థితి లేదు. పెరిగిన పిచ్చి చెట్లు, కంపలను తొలగించాల్సి ఉంది. ఇందు కోసం ప్రభుత్వం భారీగానే ఖర్చు చేయాల్సి ఉంది. వీటిని తొలగించటానికి సీఆర్‌డీఏ అధికారులు రూ.36.50 కోట్లతో టెండర్లు పిలవాల్సి వచ్చింది. టెండర్లను ఇటీవలే ఖరారు చేశారు. ఎన్‌సీసీఎల్ సంస్థ ఈ టెండర్లను దక్కించుకుంది. ఈరోజు ఉదయం నుంచి ఎన్‌సీసీఎల్ సంస్థ పిచ్చి, తుమ్మ చెట్ల తొలగింపు చేపట్టింది.

**నెల రోజుల సమయం :** వెలగపూడి సచివాలయం వెనుక వైపున ఎన్ 9 రోడ్డు నుంచి ఈ పనులను ప్రారంభించారు. ఈ పనులపై మంత్రి నారాయణ మంగళవారం సీఆర్‌డీఏ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... జంగిల్ క్లియరెన్స్ యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని, రాజధాని క్యాపిటల్ వరిధిలోని మొత్తం 99 డివిజన్లలో ఒకేసారి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. నెల రోజుల్లో జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేస్తామన్నారు. నెల రోజుల్లో ఈ పనులు పూర్తయిన తరువాత ఐఐటీ టీం ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రస్తుతం నిలిచిన నిర్మాణాలు..కొత్త వాటి పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# బుద్ధి ఉందా? తెలంగాణ పోలీసులపై ఆకునూరి మురళి ఆగ్రహం



హైదరాబాద్ : తెలంగాణకు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి రాష్ట్ర పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఓ దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రదర్శించిన తీరు సంచలనం అయిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై ఆకునూరి మురళి స్పందించారు. ఇప్పుడు కూడా థర్డ్ డిగ్రీలు ఏంటండి.. బుద్ధి ఉందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బయటకు వచ్చినవి కొన్నే.. బయటకు రానివి 10 రెట్లు ఉంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పుడు కూడా ఈ థర్డ్ డిగ్రీ చిత్రహింసలు ఏంటండి? బుద్ధి ఉందా? బయటకు వచ్చినవి కొన్నే. బయటకు రానివి పది రెట్లు ఉంటాయి. పోలీస్! %జూశ్రీముంవ ర్శీజూ'ప్రవంవ ళీశీశీఏజీఅవం శీజ జబశ్రీఅవజీఙశ్రీవ జూవశీజూశ్రీవ%. మీరు సెలవులు లేకుండా చాలా కష్టపడతారు కానీ ఇలాంటి దుర్మార్గాలతో డిపార్ట్మెంట్ అంత బదనాం అవుతుంది. ప్రభుత్వం ఇలాంటి పోలీసుల మీద కఠినచర్యలు తీసుకోవాలి. డిపార్ట్మెంట్ క్రమశిక్షణ చర్యలతో పాటు చట్టపర చర్యలు తీసుకొని నిందితులను జైలుకు పంపాలి. మరియమ్మ లాక్ అప్ డెత్ లో కూడా చట్టపర చర్యలు తీసుకోకుండా నిందిత పోలీసులను వదిలి పెట్టారు. అన్యాయం. తెలంగాణ డీజీపీ దయచేసి తెలంగాణను థర్డ్ డిగ్రీ చిత్రహింసల రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దండి. ఇంకా ఎన్నాళ్ళు?" అని ఆకునూరి మురళి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దళిత మహిళపై థర్డ్ డిగ్రీ**


రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ?లో చోరీ ఆరోపణలపై అరెస్టు అయిన దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆమెను చిత్రహింసలకు గురి చేశారు. షాద్నగర్కు చెందిన భీమయ్య అతని భార్య సునీత, కుమారుడు జగదీశ్ దీంట్లో బాధితులుగా ఉన్నారు. ఈ విషయం బయటికి రావడంతో పోలీసు ఉన్నతాధికారులు దీన్ని సీరియస్గా తీసుకున్నారు. మహిళపై దారుణమైన రీతిలో ఇబ్బందులకు గురి చేశారు. షాద్నగర్ స్టేషన్ డిటెక్టివ్ ?ఇన్స్పెక్టర్? రాంరెడ్డి, కానిస్టేబుళ్లు కరుణాకర్, మోహన్లాల్, రాజు, జాకీర్, మహిళా కానిస్టేబుల్ అఖిల ఈ థర్డ్ డిగ్రీకి కారకులని గుర్తించి వారిని సస్పెండ్ చేశారు. మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై సీఎం రేవంత్ కూడా సీరియస్ అయ్యారు. దీంతో సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, శంషాబాద్ ఏసీపీ రంగస్వామితో విచారణ చేయించి నివేదిక ఆధారంగా పోలీసులను సస్పెండ్ చేశారు. బాధితురాలు సునీతను మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణి, ఆర్ఎస్ ప్రవీణ్ తదితరులు పరామర్శించారు. అనంతరం రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు.

# చంద్రబాబుకు మైనస్, పెద్దిరెడ్డికి ప్లస్ పాయింట్, అధికారం వచ్చినా రివర్స్ అయ్యింది



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సొంత జిల్లా చిత్తూరులో ఇంకా పట్టు సాధించాలని ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ సొంతం చేసుకున్న రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అంటే పుంగనూరు, తంబళ్లపల్లెలో టీడీపీ నాయకులు ఆధిపత్య పోరు మొదలయ్యింది. మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సొంత నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయి గొడవ పడటం ఇప్పుడు టీడీపీ హైకమాండ్ కు పెద్ద తలనొప్పిగా మారింది. మొదటి నుండి టీడీపీలో ఉన్న నాయకులు, ఇటీవల వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన నాయకులు ఒకరి మీద ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవడంతో టీడీపీ హైకమాండ్ సీరియస్ అయ్యింది. వైసీపీ నుండి వలస వచ్చిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని మరో వర్గంలోని టీడీపీ కార్యకర్తలు ఆరోపించారు. ఈ విషయమై టీడీపీ హై కమాండ్ ఆరా తీసింది. ఆంధ్రప్రదేశ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పుంగనూరు నియోజక వర్గం పర్యటన సందర్భంగా టీడీపీలో వర్గ పోరు మొదలై అది బహిరంగమైంది. వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గం పుంగనూరులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి స్వాగతం పలికేందుకు ఆయనపై పూలు చల్లారు. ఈ విషయంలో టీడీపీలోని రెండు వర్గాల మధ్య గొడవలు మొదలైనాయి. మీరు పూలు చల్లకూడదు అంటే, లేదు మీరు పూలు చల్లకూడదు అని టీడీపీలోని రెండు వర్గాల నాయకులు ఒకరి మీద ఒకరు దాడులు చేసుకునేందుకు ప్రయత్నించారు. పుంగనూరు టీడీపీ నాయకుడు రమేష్ అలియాస్ ఆర్ వీ. బాబు, ఇటీవల వైసీపీ నుండి టీడీపీలో చేరిన మాధవ రెడ్డి అనుచరుల మధ్య గొడవలు మొదలైనాయి. తర్వాత టీడీపీ సీనియర్ నాయుడు బాబు వ్యక్తిగత గన్ మెన్ అతని అనుచరులు కలిసి మాధవ రెడ్డి వర్గంలోని భీమగానిపల్లెలో నివాసం ఉంటున్న మణికంఠ అనే యువకుడిని తుపాకీతో బెదిరించి పిలుచుకుని వెళ్లి ఇంట్లో నిర్బంధించారు. ఈ విషయం తెలుసుకున్న మాధవ రెడ్డి, అతని అనుచరులు బాబు ఇంటికి వెళ్లి మణికంఠ వదలి పెట్టాలని నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. టీడీపీ నాయకుడు ఆర్ వీ. బాబు అతని అనుచరులపై కేసు పెట్టాలని మాధవ రెడ్డి వర్గం పుంగనూరు పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ జయరామయ్య టీడీపీ లోని రెండు వర్గాలకు నచ్చ చెప్పారు. ఇప్పటికే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిపత్యానికి పుంగనూరులో చెక్ పెట్టాలని ప్రత్యేక ఫోకస్ పెట్టిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు సొంత పార్టీలోనే కార్యకర్తలు రెండు వర్గాలుగా చీకడం తో ఆ నియోజకవర్గం ఇన్ చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారని తెలిసింది. మొత్తం మీద పుంగనూరులో పట్టు సాధించాలని ప్రయత్నిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కి సొంత పార్టీలోనే తలనొప్పి మొదలైంది. పుంగనూరుకు వెళ్లిన మంత్రి రాంప్రసాద్ రెడ్డిని అక్కడ ఏం జరిగింది అని చంద్రబాబు ఆరా తీశారని తెలిసింది. మొత్తం మీద పుంగనూరులో టీడీపీ కార్యకర్తలు రెండుగా చీలిపోతే మొదటికే మోసం వస్తోందని, అది వైసీపీకి లాభం చేకూరుతుందని చంద్రబాబు అలర్ట్ అయ్యారని తెలిసింది.

# పోలీస్ అధికారి సమయస్పూర్తికి హ్యాట్సాఫ్



న్యూఢిల్లీ : గంగానదిలోకి దూకబోతున్న వ్యక్తిని ఓ పోలీస్ అధికారి సమయస్పూర్తితో కాపాడిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీంతో ఆ పోలీస్ అధికారిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ లో జరిగిన ఘటన ప్రకారం ఓ వ్యక్తి ఇంట్లో గొడవ పడి ఆత్మహత్య చేసుకునేందుకు గంగానది వద్దకు వచ్చాడు. నదిపై ఉన్న బ్రిడ్జి పైకి ఆత్మహత్య చేసుకుంటానని తన తండ్రిని బెదిరిస్తున్నాడు. దయచేసి వంతెన దిగిరావాలని ఆ తండ్రి యువకుడిని వేడుకుంటున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇందులో ఓ పోలీస్ అధికారి ఆత్మహత్య చేసుకుంటున్న యువకుడిని మాటల్లో పెట్టగా.. మరో పోలీస్ అధికారి వెనుక నుంచి వచ్చి ఆ యువకుడిని పట్టుకొని వంతెన గోడ మీద నుంచి కిందికి దింపి కాపాడాడు. ఈ సంఘటనను ఓ వ్యక్తి చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియోలో చాకచక్యంగా వ్యవహరించి ఆ వ్యక్తిని కాపాడిన పోలీస్ సమయస్పూర్తిని అందరూ మెచ్చుకుంటున్నారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. ఆపద సమయంలో తెలివిగా వ్యవహరించాడని, నిజంగా గ్రేట్ అంటూ పోలీస్ కు సెల్యూట్ చేస్తున్నారు.

# హైడ్రోజన్ రైలు రెడీ.. ఈ ఏడాదే లాంచింగ్.. ప్రత్యేకతలు ఇవే..




అమరావతి: భారతీయ రైల్వే కొత్త పుంతలు తొక్కుతోంది. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు దూసుకెళ్లోంది. ఒకప్పుడు బొగ్గు ఇంజిన్లతో నడిచిన రైళ్లు ఆ తర్వాత డీజిల్ ఇప్పుడు పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ రైళ్లుగా రూపాంతరం చెందాయి. కాగా వాటిని ఆధునిక హంగులు జోడిస్తూ.. కొన్ని సంవత్సరాల క్రితం వందే భారత్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇది విజయవంతం కావడంతో నూతన ఆవిష్కరణల దిశగా రైల్వే శాఖ అడుగులు వేస్తోంది. అందులో భాగంగా బుల్లెట్ రైళ్ల విలైనంత వేగంగా పట్టాలెక్కించేందుకు ఏర్పాటు చేస్తోంది. ఈ మధ్యలోనే పూర్తి స్థాయి హైడ్రోజన్ రైలు పరిచయం చేసేందుకు సమాయత్తమవుతోంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతిలో భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చి దిద్దే లక్ష్యంతో పనిచేస్తున్న జాతీయ హైడ్రోజన్ మిషన్‌తో భారతీయ రైల్వే అనుసంధానమై ఈ ప్రాజెక్టును చేపట్టింది. అన్నీ కుదిరితే ఈ ఏడాది చివరి నాటికి తొలి భారతీయ హైడ్రోజన్ రైలును పట్టాలెక్కించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**2047 నాటికి 50 రైళ్లు..**

భారతీయ రైల్వే హైడ్రోజన్ రైళ్ల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టింది. ఈ ఏడాది చివరి నాటికి తొలి భారతీయ హైడ్రోజన్ రైలును ప్రారంభించే అవకాశం ఉన్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే బోర్డు సభ్యుడు (మౌలిక సదుపాయాలు) అనిల్ కుమార్ ఖండేల్వాల్ తెలిపారు. అంతేకాక 2047 నాటికి దాదాపు 50 రైలును ప్రారంభించే ప్రణాళికలు ఉన్నట్లు ప్రకటించారు. అంతేకాక 2027 నాటికి మొట్టమొదటి బుల్లెట్ రైలును కూడా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. దేశంలో మొదటి హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ ట్రాక్ లో ఉందని వివరించారు. ఈ చర్యలన్నిటి వెనుక ఉ న్నప్రధాన ఉద్దేశం.. మన రైల్వేలోని కార్బన్ పాదముద్రను తగ్గించడంతో పాటు అన్ని కార్యకలాపాలలో క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ను ఇంటిగ్రేట్ చేయడమని ఆయన పేర్కొన్నారు. అలాగే రైళ్ల భద్రత, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పురోగతి గురించి కూడా మాట్లాడారు. స్వదేశీ రైలు రక్షణ వ్యవస్థ కవాచ్ విస్తరణ గురించి వివరించారు. వెర్షన్ %*౫% కోసం తుది స్పెసిఫికేషన్‌లు ఖరారు చేసినట్లు కూడా ఖండేల్వాల్ ప్రకటించారు.

**హైడ్రోజన్ తో ప్రయోజనం ఏమిటి..**

హైడ్రోజన్ రైలు పర్యావరణ హితంగా పనిచేస్తాయి. ప్రస్తుతం నడుస్తున్న వాటితో పోల్చితే కాలుష్యాన్ని తగ్గిస్తాయి. హైడ్రోజన్, ఆక్సిజన్ కలిసినప్పుడు ఇంజిన్ కు అవసరమయ్యే విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. ఒక హైడ్రోజన్ రైలులో ఎనిమిది బోగీలుంటాయి. హరియాణా,

# వివేకా హత్య కేసులో బిగ్ టర్న్ - ప్రభుత్వం కీలక నిర్ణయం..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. వివేకా హత్య కేసులో ఆసక్తికర అంశాలు కొనసాగుతున్నాయి. తన తండ్రి హత్య కేసులో న్యాయ పోరాటం చేస్తున్న వివేకా కుమార్తె సునీత తొలి సారి ఏపీ సచివాలయానికి వచ్చారు. హోం మంత్రి అనితతో భేటీ అయ్యారు. వివేకా హత్య తదనంతర పరిణామాలను హోమ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి వివేకా హత్య కేసులో న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ దక్కింది.

**అనితతో సునీత భేటీ :** వైఎస్ వివేకా కుమార్తె సునీత సచివాలయంలో హోం మంత్రి సునీతతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. తన తండ్రి హత్య కేసులో జరిగిన అన్యాయం పై అనితకు సునీత వివరించారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక పోలీసులు హంతకులకు అండగా నిలిచారని, వారిపై చర్యలు తీసుకోవాలని సునీత కోరారు. కేసు విచారణ జరుపుతున్న సీబీఐ అధికారులపై తప్పుడు కేసులు పెట్టడంతో పాటు సాక్ష్యుల్ని బెదిరించిన పోలీసులు కేసును నీరుగార్చే విధంగా వ్యవహరించారని తెలిపారు. సునీత నుంచి అనిత మరింత సమాచారం సేకరించారు.

**వివేకా హత్య కేసుపై :** సునీతకు హోం మంత్రి అనిత కీలక హామీ ఇచ్చారు. ప్రస్తుతం సీబీఐ విచారణలో ఉన్న ఈ కేసుకు సంబంధించి సంపూర్ణ సహకారం ఉంటుందని అనిత భరోసా ఇచ్చారు. దోషులకు శిక్షపడేలా చూసేందుకు ప్రభుత్వం చిత్తశు ద్ధితో పని చేస్తుందన్న అనిత తప్పు చేసిన పోలీసులను వదిలిపెట్టమని స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం అసెంబ్లీ వేదికగా శాంతి భద్రతల పైన ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదల సమయంలోనూ వివేకా హత్య కేసు అంశాన్ని ప్రస్తావించారు. ఈ కేసులో నిందితులు ఎవరో త్వరలోనే బయటకు వస్తుందని వ్యాఖ్యానించారు.

**ప్రభుత్వం తాజా హామీతో :** జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సునీత ప్రభుత్వం నుంచి సహకారం కోరలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నేరుగా సచివాలయానికి వచ్చారు. అటు కోర్టులో అవినాశ్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. తాజా ఎన్నికల సమయంలోనూ జగన్ ను ఓడించాలని సునీత పిలుపునిచ్చారు.

# IIT Madras receives historic Rs 228 crore donation from 1970 alumnus

Indian Institute of Technology Madras (IIT Madras) has received its largest single donation ever of Rs 228 Crore from its Distinguished Alumnus Awardee Dr. Krishna Chivukula.This generous donation is one of the largest ever made to an educational institution in India's history.In recognition of this historic contribution, IIT Madras has named an academic block the 'Krishna Chivukula Block'.The naming ceremony was held on August 6, 2024, attended by Dr. Krishna Chivukula, IIT Madras Director Professor V Kamakoti, Dean of Alumni and Corporate Relations Professor Mahesh Panchagnula, and other faculty, researchers, staff, and students.The substantial donation will be utilised for multiple purposes, including supporting international students through scholarships, research excellence grants, an undergraduate fellowship




programme, a sports scholar programme, and the development of the Shaastra Magazine. Additionally, funds will be allocated for the maintenance of the Krishna Chivukula Block and other activities.Dr. Krishna Chivukula graduated from IIT Madras with an MTech in Aerospace Engineering in 1970 and received an MBA from Harvard Business School in 1980.He has had a distinguished career, founding two world-leading companies in succession: Shiva Technologies Inc. and Indo MIM Pvt Ltd.He has also made significant strides in engineering manufacturing technology.In 1997, he introduced the state-of-the-art Metal Injection Molding (MIM) technology to India. His company, INDO US MIM Tec, now leads the world in MIM technology in terms of capacity and sales, with a projected turnover of nearly Rs 1,000 crore.Professor V Kamakoti expressed profound gratitude, stating, "That our alumnus still remembers his Alma Mater after several decades reinforces the fact that education is the only immortal wealth that we can give to mankind. Grateful to Shri Krishna Chivukula for his big contribution, which will benefit several future generations of students in their pursuit of knowledge."Professor Mahesh Panchagnula lauded Dr. Chivukula's generosity, "Dr. Krishna Chivukula is not just a successful techno-businessperson but also an ideal alumnus. His humility and generosity will stand as exemplar characteristics for generations of alumni."Kaviraj Nair, CEO of the Office of Institutional Advancement, IIT Madras, added, "We are profoundly grateful to Dr. Krishna Chivukula, an esteemed alumnus of IIT Madras, for his extraordinary generosity and unwavering commitment to our institution."IIT Madras raised a record Rs 513 Crore during the financial year 2023-24, a 135% increase from the previous year.The funds were raised through contributions from alumni, individual philanthropists, CSR funds, and grants from corporate firms.The total amount raised through alumni alone was Rs 367 Crore, marking a 282% increase from the previous year.

## Daughter Turns Inspiration As CJI Chandradchud Goes Vegan



New Delhi: Drawing inspiration from his daughters, Chief Justice of India DY Chandrachud said that he has opted to turn completely vegan. Addressing a Delhi High Court event, CJI Chandrachud threw light on the conversation he had with his daughter where the latter stressed on leading a "cruelty-free life"."I have two daughters who are specially-abled, and they continue to inspire me in wh atever I do. I have gone vegan recen tly because my daughter said we sho uld lead a cruelty-free life," CJI said.

**CJI Chandrachud Avoids Buying Silk, Leather Items**

Chandrachud said that he initially embraced veganism by eliminating dairy and honey from his diet, adopting a strictly vegan lifestyle. However, his daughters later told him that this wasn't sufficient; he needed to avoid wearing anything made from "cruelty"."I don't buy any silk products or any new leather products. My wife doesn't buy any silk or leather products either. Whatever we have we cannot throw away, but at least it's the first step towards a more vegan life style," he added.Chandrachud made his remarks during the inauguration of a Sagar Ratna restaurant at the De lhi High Court campus and the lau nch of the court's Digital Law Reports.

**What 'Vegan' Means ?**

Veganism is a lifestyle and dietary choice that excludes all animal products. This means that vegans do not consume meat, dairy, eggs, or honey, and they also avoid using or wearing products made from animals, such as leather, wool, and silk. The aim of veganism is to minimize harm to animals and reduce the exploitation of animal resources. Many vegans also seek to avoid products that involve animal testing or are associated with environmental damage linked to animal agriculture.

## India Intensifies Action on Black Money and Money Laundering: Latest Figures Revealed

New Delhi: India has significantly ramped up its efforts to combat black money and money laundering over the past nine years, as detailed in a report to Parliament on Tuesday.The government has launched 163 investigations and issued assessment orders in 652 cases under the Black Money (Undisclosed Foreign Income and Assets) and Imposition of Tax Act, raising a demand of ?17,162 crore.Union Minister of State for Finance, Pankaj Chaudhary, provided these figures in a written response to the Rajya Sabha. He noted that, as of March 31, 2024, the government had passed orders under sections 10(3) and 10(4) of the Act, resulting in the aforementioned demand, and initiated 163 prosecutions. The minister also highlighted that, from 2019-20 to 2023-24, 109 of these prosecutions were launched.The Black Money Act, introduced by the National Democratic Alliance (NDA) in July 2015, aims to tackle black money stashed abroad and the evasion of taxes related to such assets. A Special Investigation Team (SIT) was also established to address this issue. The law provided a one-time opportunity for individuals to disclose undisclosed foreign assets. During the three-month compliance window from July 1 to September 30, 2015, 648 disclosures involving assets worth ?4,164 crore were made, leading to tax and penalty collections totaling approximately ?2,476 crore.In addition, Chaudhary provided an update on money laundering investigations conducted by the Enforcement Directorate (ED). As of July 31, 2024, the ED had filed 7,083 cases under the Prevention of Money Laundering Act (PMLA) and attached properties worth ?1.31 lakh crore. Between January 1, 2019, and




July 31, 2024, 4,467 PMLA cases were registered, and charge sheets were filed in 831 of these cases. The ED has also filed charge sheets against 1,519 companies under PMLA since January 1, 2019.The PMLA, enacted in 2002 and implemented on July 1, 2005, grants the ED substantial powers to record statements and use them to file charge sheets, playing a crucial role in the fight against financial crimes.

## Every penny raised will be used for Wayanad, will rebuild all houses: CM

THIRUVANANTHAPURAM: Chief Minister Pinarayi Vijayan on Tuesday said that foreign environmental architects will be brought in to implement rehabilitation and townships in Chooralmala and Mundakkai in Wayanad which were recently hit by landslides.Speaking at a press conference, the Chief Minister said that every money raised will be used for Wayanad."We have not estimated how much money will be needed for rehabilitation. The government will definitely raise sufficient money required for the rehabilitation of the affected people. The government will directly implement the project. Whether the township should be situated in the disaster area itself or somewhere else will shortly be decided by the authorities. The Vellarmala Govt School, destroyed by the landslide, will be rebuilt under the same name. We will rebuild all houses in the region," the CM said."Buildings that are severely damaged and liable to collapse will be demolished as per the Disaster



Management Act. The Public Works Department will calculate the compensation. The Disaster Management Authority will conduct a 'Post Disaster Needs Assessment'," the CM said.180 working days through the employment guarantee scheme. Wards 10, 11 and 12 directly affected by the landslide in Meppadi Gram Panchayat have been declared disaster-affected areas. Here, 180 working days will be provided through the employment guarantee scheme. The Relief Commissioner has been assigned to take necessary steps for the visit of a four-member Inter-Ministerial Central Team (IMCT) headed by the Union Home Ministry Joint Secretary to the disaster area.Salary challenge It is agreed that government employees and those working in public sector institutions, aided schools and colleges will contribute at least five days' salary towards the reconstruction of Wayanad. Employees can opt to donate the money in multiple instalments or all at once. Those who pay in instalments should pay one day's salary in the next month and two days' salary in the following two months. Further actions will be taken through SPARK software. Onam exams postponedThe first term examinations scheduled to be held from September 2 to 12 have been postponed in Vellarmala and Mundakkai schools. The new dates will be announced later.Free electricity to three wards in Meppadi Electricity Minister K Krishnankutty directed the KSEB to provide free power for six months in wards 10, 11 and 12 of the Meppadi panchayat which were hit by the landslides.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# FM Sitharaman Clarifies Minimum Balance Rules For PM Jan Dhan And Savings Accounts


Union Finance Minister Nirmala Sitharaman clarified on Wednesday that minimum account balance rules do not apply to PM Jan Dhan Yojana (PMJDY) accounts or basic savings accounts.This exemption means that these types of accounts do not require customers to maintain a minimum balance.In response to a question in the Rajya Sabha, Sitharaman stated, "Minimum account balance rules are not applicable to PM Jan Dhan acco unts or basic savings accounts. These rules apply only to bank accounts that require customers to keep a specified minimum balance." This statement addressed concerns over the Rs 8,500 crore collected in penalties by public sector banks over the past five years for non-maintenance of minimum balance.Several government banks have imposed fines for not maintaining the required minimum balance. These include Punjab National Bank, Bank of Baroda, Bank of India, Punjab and Sind Bank, Union Bank of India, UCO Bank, Indian Bank,



Canara Bank, Bank of Maharashtra, and Central Bank of India.Minister of State (MoS) for Finance, Pankaj Chaudhary, had previously reported to the Lok Sabha that public sector banks collected Rs 2,331 crore in fines during the financial year 2023-24 alone. Specifically, Punjab National Bank collected Rs 633 crore, Bank of Baroda Rs 386 crore, and Indian Bank Rs 369 crore in penalties for non-maintenance of minimum balance."This amount was 25 per cent more than the amount from last year," the MoS said.The Finance Minister's comments aim to clarify the scope of minimum balance rules and the types of accounts they affect.

# Muslim students petition Supreme Court against hijab ban by ..., Chief Justice said..

New Delhi | Muslim girls of a Mumbai college have filed a Special Leave Petition before the Supreme Court against the Bombay High Court judgment, which had rejected their plea challenging the ban on sporting hijabs, veils, stole, caps, etc.On Tuesday Chief Justice of India, DY Chandrachud told the petitioners' counsel that he has assigned the Bench to hear the matter and it will be listed soon for disposal."The prohibition of wearing a hijab rather leads to indirect discrimination against female Muslim students regardless of the motive behind the Impugned Instruction as the outcome is prejudicial and discriminatory - the same violates Article 14 of the Constitution," said the plea filed through advocate Abiha Zaidi.The prohibition of wearing a hijab has resulted in female Muslim students being stigmatised and not being able to attend classes - this also has resulted in victimisation and indirect discrimination under the guise of enforcing discipline, it added.On June 26, a Division Bench comprising Justice AS Chandurkar and Justice Rajesh Patil of the Bombay HC dismissed Muslim students' plea saying they were not in-



clined to interfere with the decision of the Chembur Trombay Education Society (CTES)'s NG Acharya & DK Marathe College.The girls, students of SYBSc and TYBSc (Computer Science) programmes for the past two years, had termed the CTES management's decision as "arbitrary, unreasonable, bad in law and perverse" in their petition.The petitioners contended that the new dress code imposed by the college violated their fundamental rights to privacy, dignity and religious freedom.Pertinently, a two-judge Bench of the Supreme Court, in October 2022, gave a split verdict on petitions challenging the validity of the ban on hijab worn by some Muslim girl students in classrooms of pre-university colleges in Karnataka and directed that the matter be posted before the Chief Justice of India, who is the Master of Roster, for setting up a larger Bench.

# 'Come Back Stronger!': PM Modi Consoles Vinesh Phogat As She Gets Disqualified From Paris Olympics 2024



Prime Minister Narendra Modi came forward and consoled India's star woman wrestler Vinesh Phogat after she was disqualified from the 50 kg women's wrestling event on Wednesday.Taking to his official account on X, Modi posted, "Vinesh, you are a champion among champions! You are India's pride and an inspiration for each and every Indian. Today's setback hurts. I wish words could express the sense of despair that I am experiencing. At the same time, I know that you epitomise resilience. It has always been your nature to take challenges head on. Come back stronger! We are all rooting for you."According to an report citing sources, PM Narendra Modi spoke to IOA President PT Usha and sought first-hand information from her on the issue and the options India has in the wake of Vinesh's setback. He reportedly also asked her to explore the full range of options to help Vinesh's case. He also urged PT Usha to file a strong protest regarding her disqualification if that helps Vinesh.Grappler Vinesh Phogat was disqualified today from the 50 kg women's wrestling event. Vinesh was scheduled to take on United States's Sarah Ann Hildebrandt in the Gold Medal match.A statement issued by the Indian Olympic contingent said that Phogat had tipped the scales above the 50 kg mark and was disqualified."It is with regret that the Indian contingent shares news of the disqualification of Vinesh Phogat from the Women's Wrestling 50 kg class. Despite the best efforts by the team through the night, she weighed in a few grams over 50 kg this morning. No further comments will be made by the contingent at this time. The Indian team requests you respect Vinesh's privacy. It would like to focus on the competitions on hand," the statement read.Vinesh Phogat had entered the Gold Medal bout after beating Cuba's Yusneylis Guzman Lopez 5-0 in the semi-finals on Tuesday night.

# How Did Sheikh Hasina Land Safely In India

New Delhi: Given the events that unfolded in Bangladesh just before 3 pm and after 3pm on Monday, August 5, it was certain that Bangladesh Prime Minister Sheikh Hasina would not be staying in the country.As she boarded the C-130 transport aircraft and took off, it was certain that she will turn toward India, a friendly neighbour and a staunch ally. And it happened exactly that way as her aircraft headed toward the western side.In India, security agencies were prepared for all eventualities.The Indian Air Force (IAF) radars actively monitored the airspace over Bangladesh and detected a low-flying aircraft approaching India around 3 PM,.The aircraft was permitted entry into Indian airspace as air defense personnel were aware of its occupants. To ensure the aircraft's security, two Rafale fighter jets from the 101 Squadron at Hashimara Air Base in West Bengal were deployed over Bihar and Jharkhand.The C-130 transport aircraft, which was carrying the former premier, followed its designated flight path under the close surveillance of ground agencies, which maintained constant communication with senior Indian security officials, according to sources.Air Chief Marshal VR Chaudhari and General Upendra Dwivedi, the heads of the Indian Air Force and Indian Army respectively, were closely monitoring the situation, the sources added.Furthermore, a high-level security meeting took place, involving the chiefs of intelligence agencies, General Dwivedi, and the chief of Integrated Defence Staff, Lieutenant General Johnson Philip Mathew. Upon Sheikh Hasina's aircraft touching down at Hindon air base at ap-



proximately 5:45 PM, she was welcomed by National Security Advisor Ajit Doval. They engaged in an hour-long meeting where the ongoing situation in Bangladesh and her subsequent plans were discussed. Later in the evening, the NSA departed from the airbase to provide a briefing at a Cabinet Committee of Security meeting, which was presided over by Prime Minister Narendra Modi.The PM was kept informed about the developments throughout the day.

# The Longest Railway Station Name In India Has 57 Letters: Details Here

Indian Railways ranks fourth in the world's largest train network with around 1,14,500-kilometre track and about 7,500-8000 stations.But do you know out of these 8000 stations, which Indian Railway Station has the longest name?Recently, the Southern Railway posted some interesting facts about the Puratchi Thalaivar Dr. M.G. Ramachandran Central Railway Station, in Tamil Nadu on their official X handle. As per the post, the Chennai Central Railway Station, with 57 letters, has the longest name among all the railway stations in India."Did you know that Chennai Central Railway Station boasts the longest name among all Indian railway stations," the post caption reads.According to Mathrubhumi.com, the station, which was initially known as Madras Central and later Chennai Central, was renamed Puratchi Thalaivar Dr. M.G. Ramachandran Central Railway Station in 2019 after the Union government accepted the Tamil Nadu



AIADMK government's recommendation to rename the station in honour of the former Chief Minister M.G. Ramachandran.It connects Chennai to several parts of Northern India, including Kolkata, Mumbai and Delhi, as well as other regions throughout the country. Also, it holds the NSG-1 category status under the Chennai division of the Southern Railway zone. Apart from this, the station serves at the primary terminus in the city and is among the busiest stations in Southern India.Previously, it was Andhra Pradesh's Venkatanarasimharajuvaripeta Railway Station that held the title of having the longest Railway station name.It is noteworthy that Chennai's Puratchi Thalaivar Dr MG Ramachandran Central Railway station, also known as Chennai Central by the citizens of Tamil Nadu, lost its title of the World's Longest Railway Station Name in 2019.According to TOI, the Llanfairpwllg wyngyllgogerych wyrndrob wllllanty siliogogogoch station in Wales, UK with a total count of 58 letters, currently holds the title of the World's Longest Railway Station Name. It is also listed in the Guinness Book of Records for being the destination with the longest name in the UK. Moreover, talking about the Indian Railways, the Howrah Junction located in West Bengal is the largest Railway station in India in terms of area and platforms. Established in 1854, the station boasts an extensive networkof23 platforms and 26 tracks.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# సలార్ 2 ఆలస్యం.. ఎందుకంటే?

ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ మూవీ గత ఏడాది డిసెంబర్ లో రిలీజ్ అయ్యి వరల్డ్ వైడ్ గా 700 కోట్ల కలెక్షన్స్ అందుకుంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అంతకుముందు సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్ తో హ్యాట్రిక్ డిజాస్టర్స్ అందుకున్నారు. ఈ సినిమాలు ప్రభాస్ ఇమేజ్ ని కూడా కొంతమేరకు దెబ్బతీశాయి. ముఖ్యంగా ఆదిపురుష్ సినిమాలో ప్రభాస్ లుక్స్ అయితే మరీ దారుణంగా ఉన్నాయి. ఈ లుక్స్ చూసిన తర్వాత ప్రభాస్ పని అయిపోయిందని చాలా మంది విమర్శలు చేశారు. మీమ్స్ క్రియేట్ చేసి ట్రోల్ చేశారు. అయితే సలార్ సినిమాతో ప్రభాస్ మరల తన స్టామినా చూపించారు. అందులో బలమైన దేవా క్యారెక్టర్ కి ప్రభాస్ పూర్తిస్థాయిలో న్యాయం చేసాడు. ఆ క్యారెక్టర్ లో ప్రభాస్ లుక్స్ కూడా ఫ్యాన్స్ ని ఆకట్టుకున్నాయి. ఓ విధంగా చెప్పాలంటే సూపర్ హీరో తరహాలో దేవా క్యారెక్టర్ సలార్ లో ఉంటుంది. ప్రశాంత్ నీల్ కూడా ప్రభాస్ ని సలార్ మూవీలో అద్భుతంగా ఎలివేట్ చేశాడు. దీంతో సలార్ కి సీక్వెల్ గా రాబోయే శౌర్యంగ పర్వం పైన ఎక్స్ పెక్టేషన్స్ అమాంతం పెరిగిపోయాయి. ఖాన్సార్ మెయిన్ కథ అంతా కూడా ఈ శౌర్యంగ పర్వంలోనే ఉండబోతోందని కూడా సలార్ మూవీ క్లైమాక్స్ తో రివీల్ అయ్యింది.

# ఆ సమయంలో కన్నీళ్లు ఆగలేదు




తమిళ సినీ ప్రేక్షకులతో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులు గత ఏడాది కాలంగా ఎదురు చూస్తున్న 'తంగలాన్' సినిమా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. చియాన్ విక్రమ్ హీరోగా పా రంజిత్ దర్శకత్వంలో రూపొందిన తంగలాన్ సినిమా పై ప్రకటించినప్పటి నుంచి అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా విక్రమ్ లుక్ మరియు సినిమా కాన్సెప్ట్ తెలిసిన తర్వాత సినిమా స్థాయి అమాంతం పెరిగింది అనడంలో సందేహం లేదు. ఈ సినిమాలో విక్రమ్ ను విభిన్నమైన లుక్ లో చూశాం. తంగలాన్ సినిమా కోసం విక్రమ్ చాలా మారాడు. ఆయన ఫిజిక్ విషయంలో ఫ్యాన్స్ తో పాటు ఇండస్ట్రీ వారు కూడా షాక్ అయ్యే విధంగా మారాడు. అంతగా మారడానికి ఆయనకు కథ నచ్చడమే అంటూ ఆయన సన్నిహితులు చెప్పుకొచ్చారు. ఒక హీరో సినిమా కోసం, పాత్ర కోసం ఇంత కష్టపడుతారా అంటూ చాలా మంది కూడా విక్రమ్ తంగలాన్ గెటప్ ను చూసి అన్నారు అంటే ఏ స్థాయిలో ఆయన ఈ సినిమా కోసం మేకోవర్ అయ్యాడో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో తంగలాన్ సినిమాకి ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. సినిమా ప్రమోషన్ లో భాగంగా దేశ వ్యాప్తంగా చిత్ర యూనిట్ సభ్యులు చక్కర్లు కొడుతున్నారు. ఇటీవల హైదరాబాద్ కి కూడా విక్రమ్, పా రంజిత్ తో పాటు ఇతర యూనిట్ సభ్యులు విచ్చేశారు. ఆ సమయంలో మీడియాతో విక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా కథ కోసం ఏం చేసినా తప్పు లేదు అనిపించింది. అందుకే చాలా రోజుల సమయం కేటాయించి, బరువు తగ్గడంతో పాటు, చాలా కష్టమైన సన్నివేశాలు చేశాను అన్నాడు. దర్శకుడు పా రంజిత్ మాట్లాడుతూ... తంగలాన్ సినిమా యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో నాకు కన్నీళ్లు ఆగలేదు. ముఖ్యంగా విక్రమ్ సర్ పక్కటెముకలకు గాయం అయిన సమయంలో కూడా ఆయన యాక్షన్ సన్నివేశాల్లో షూటింగ్ లో పాల్గొన్నారు. ఆ యాక్షన్ సన్నివేశాల షూటింగ్ కి గ్యాప్ తీసుకోవాలని భావించాం. కానీ విక్రమ్ సర్ మాత్రం షూటింగ్ కి బ్రేక్ రాకూడదు అనే ఉద్దేశ్యంతో నొప్పిని భరిస్తూనే షూటింగ్ లో పాల్గొన్నారు. ఆయన షూటింగ్ సమయంలో పడ్డ బాధ కు నాకు కన్నీళ్లు ఆగలేదు. షూటింగ్ పేరుతో విక్రమ్ సర్ ను ఇంత బాధ పెడుతున్నాను అనిపించింది. ఆయన మాత్రం ఎంత కష్టం అయినా ఇష్టంతోనే షూటింగ్ లో పాల్గొన్నాడు. ఆయన గతంలో కూడా కాలుకు 23 ఆపరేషన్ లు అయినా కూడా షూటింగ్ లో పాల్గొన్నారు. అంతటి డెడికేషన్ ఉండటం వల్లే విక్రమ్ సర్ ఈ స్థాయికి చేరుకున్నారు అంటూ పా రంజిత్ చెప్పుకొచ్చాడు. ఈ మధ్య కాలంలో పా రంజిత్ నుంచి వచ్చిన సినిమాలన్నీ కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాయి. ఈ సినిమా కూడా ఖచ్చితంగా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంటూ యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా ఉన్నారు. షూటింగ్ సమయంలో పడ్డ కష్టం అంతా కూడా హిట్ టాక్ తో పోతుందనే నమ్మకంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా పోటీ లేకపోవడంతో సినిమా భారీ వసూళ్లు దక్కించుకుంటుంది అనే నమ్మకంను బాక్సాఫీస్ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.



# సూర్య 44 చాలా పెద్ద ప్లానింగే..!

కోలీవుడ్ స్టార్ సూర్య ఈమధ్య తన పంథా మార్చి కొంత సమాజానికి ఉపయోగపడే కథా నేపథ్యంతో సినిమాలు చేస్తున్నాడు. రియల్ లైఫ్ స్టోరీస్ తో పాటుగా స్ఫూర్తిని నింపే కథలను తెరకెక్కిస్తున్నాడు. ఐతే తను చేస్తున్న ఈ ప్రయత్నాలను ఫ్యాన్స్ కూడా సక్సెస్ చేస్తున్నా విక్రం సినిమాలో రోలెక్స్ పాత్రలో సూర్య చూపించిన మాస్ అంశాలు మిస్ అవుతున్నామని గుర్తుచేసుకున్నారు. అందుకే విక్రం సినిమాలో రోలెక్స్ పాత్ర చూశాక సూర్య ఎందుకు ఇలాంటి సినిమాలు చేయట్లేదన్న భావన ప్రతి అభిమానికి కలిగింది. ఐతే ఈ విషయం తను కూడా గుర్తించిన సూర్య ఇప్పుడు తన మాస్ పంథాతో సినిమాలు చేస్తున్నట్టు అర్థమవుతుంది. సూర్య ప్రస్తుతం కంగువ సినిమాతో వస్తున్నాడు. శివ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సూర్య నెక్ట్ లెవెల్ పర్ఫార్మెన్స్ తో అలరిస్తాడని అంటున్నారు. ఇక సూర్య ఈ సినిమా తర్వాత చేస్తున్న కార్తీక్ సుబ్బరాజ్ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా కంప్లీట్ గా సూర్య మార్క్ మాస్ సినిమాగా రాబోతుందని అంటున్నారు. సూర్య కెరీర్ మొదట్లో మాస్ అండ్ కమర్షియల్ సినిమాలు చేస్తూ వచ్చాడు. ఐతే ఈమధ్య అలాంటి సినిమాలు తీయడం మానేసిన సూర్య ఆడియన్స్ తన నుంచి ఎలాంటి సినిమాలు ఆశిస్తున్నారు అన్న క్లారిటీకి వచ్చాడు. అందుకే సూర్య 44 ని కంప్లీట్ గా ఫ్యాన్స్ కి మాస్ ఫీస్ట్ అందించేలా చేస్తున్నాడు. కార్తీక్ సుబ్బరాజ్ కూడా ఈ సినిమాలో వింటేజ్ సూర్యని చూపించబోతున్నాడని అర్థమవుతుంది. జస్ట్ సూర్య 44 గ్లింప్స్ తోనే సినిమా ఎలా ఉండబోతుంది అన్నది శాంపిల్ చూపించారు. సూర్య 44 పక్కా కమర్షియల్ లెక్కలతో వస్తుందని టాక్. సినిమాలో సూర్య గ్యాంగ్ స్టర్ గా కనిపిస్తున్నారు. అంతేకాదు సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్దే హీరోయిన్ గా నటిస్తుంది. సో సినిమాలో హీరో నే కాదు హీరోయిన్ తో కూడా స్పెషల్ క్రేజ్ తెచ్చుకునేలా ఉన్నారు. సూర్య 44 లో పూజా గ్లామర్ షో స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని టాక్. సో సూర్య ఫ్యాన్స్ కొన్నాళ్లుగా ఎదురుచూస్తున్న మాస్ మసాలా మూవీగా ఈ ప్రాజెక్ట్ వస్తుందని అంటున్నారు. అదే జరిగితే మాత్రం సూర్య మాస్ స్టామినా ఏంటన్నది మరోసారి బాక్సాఫీస్ దగ్గర చూపించే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.

# మొన్న కృతి.. నిన్న శ్రీలీల.. నేడు భాగ్యశ్రీ!



టాలీవుడ్ లో హీరోయిన్లకు కొరత ఉండదు. ప్రతీ వారం ఓ కొత్త భామ ఇండస్ట్రీకి పరిచయం అవుతూనే ఉంటుంది. వారిలో కొందరు వరుస అవకాశాలు దక్కించుకుని కొన్నాళ్లపాటు హవా కొనసాగిస్తారు. మరికొందరు మాత్రం ఒకటీ రెండు చిత్రాలకే పరిమితం అవుతుంటారు. అందుకే క్రేజ్ ఉన్నప్పుడే దాన్ని క్యాష్ చేసుకోవాలని భావిస్తుంటారు. ఇప్పుడు భాగ్యశ్రీ బోర్సే అనే మరో కొత్త హీరోయిన్ తెలుగు తెరకు పరిచయం కాబోతోంది. ఫస్ట్ మూవీ రిలీజ్ కాకుండానే క్రేజీ ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతోంది. రవితేజ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'మిస్టర్ బచ్చన్'. ఈ చిత్రంతోనే అందాల ముద్దుగుమ్మ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ లో అమ్మడు అందరి దృష్టిని ఆకర్షించింది. పోస్టర్లతోనే యువ హృదయాలను కొల్లగొట్టింది. పాటల్లో తన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాస్ సాంగ్ లో రవితేజ ఎనర్జీని మ్యాచ్ చేస్తూ స్టెప్పులేయడమే కాదు, మెలోడీ సాంగ్ లో తన గ్లామర్ తో స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంది. దీంతో ఇప్పుడు భాగ్యశ్రీ యూత్ కి క్రష్ గా మారిపోయింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈమె సందడే కనిపిస్తోంది. పూణేకు చెందిన భాగ్యశ్రీ బోర్సే.. మోడలింగ్ రంగంలో గుర్తింపు తెచ్చుకుని, పలు బ్రాండ్ ఎండార్స్మెంట్స్ చేసింది. 'యారియాన్ 2' మూవీతో బాలీవుడ్ లో తెరంగేట్రం చేసింది. ఇటీవల 'చందు ఛాంపియన్' చిత్రంలో స్పెషల్ రోల్ చేసింది. ఈ క్రమంలో 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అయింది. అయితే ఈ మూవీ రిలీజ్ కాకుండానే అమ్మడు పెద్ద బ్యానర్స్ లో స్టార్ హీరోల సరసన నటించే అవకాశాలు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. యువ హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో రూపొందుతున్న VD 12' సినిమాలో భాగ్యశ్రీ బోర్సేని హీరోయిన్ గా తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలానే హీరో నాని నటించే ఓ మూవీ కోసం ఆమెను సంప్రదిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైతే అందం, అదృష్టం రెండూ ఈ ముద్దుగుమ్మకు కలిసొచ్చాయి. 'మిస్టర్ బచ్చన్' విడుదలైన తర్వాత అభినయం కూడా ఉందని ప్రూవ్ అయితే, అనతి కాలంలోనే క్రేజీ హీరోయిన్ గా మారే ఛాన్స్ ఉంది. యంగ్ హీరోయిన్లలో కృతిశెట్టి, శ్రీలీల మాత్రమే ఓవర్ నైట్ స్టార్ డమ్ అందుకున్నారు. 'ఉప్పెన' సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన కృతి.. బ్యాక్ టూ బ్యాక్ స్టార్ హీరోల చిత్రాల్లో నటించే అవకాశాలు కొట్టేసింది. అయితే లైన్ గా రెండు మూడు ఫ్లాప్స్ పడటంతో స్పీడ్ తగ్గించింది. మరోవైపు 'పెళ్లి సందడి'తో తెలుగులోకి వచ్చిన శ్రీలీల.. ధమాకా తర్వాత చేతినిండా ప్రాజెక్ట్స్ తో బిజీగా మారిపోయింది. కానీ ఈ మధ్య పరాజయాలు పలకరించడంతో స్లో అండ్ స్టడీగా వెళ్తోంది. ఇప్పుడు భాగ్యశ్రీ బోర్సే కూడా వస్తూ వస్తూనే వరుసగా ఆఫర్స్ దక్కించుకుంటోంది. మరి టాలీవుడ్ లో అమ్మడి కెరీర్ ఎలా సాగుతుందో చూడాలి.

# కామెడీతో వారికి గట్టి పోటీనిస్తాడా?



టాలీవుడ్ లో ఇప్పుడు కావాల్సినంత మంది కమెడియన్లు ఉన్నారు. జబర్దస్త్ షో క్లిక్ అయిన తర్వాత చాలామంది వర్ధమాన హాస్యనటులు ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. ఎంతమంది వచ్చినా, ఎవరికి వారు తమ ప్రత్యేకతను చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే సత్య, రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి, ప్రవీణ్, సుదర్శన్ లాంటి ఈతరం కమెడియన్లు వచ్చిన తరువాత, సీనియర్ కమెడియన్ల జోరు కాస్త తగ్గిందనే చెప్పాలి. అలాంటి వారిలో అలీ కూడా ఉన్నారు. టాలీవుడ్ సీనియర్ మోస్ట్ కమెడియన్లలో అలీ ఒకరు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన.. గత మూడు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. వెయ్యికి పైగా చిత్రాల్లో నటించారు. తెలుగుతో పాటుగా హిందీ, తమిళ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. హాస్య నటుడిగానే కాకుండా హీరోగా, క్యారక్టర్ ఆర్టిస్టుగా, టీవీ వ్యాఖ్యాతగానూ గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే గత కొంత కాలంగా అలీ హవా కాస్త తగ్గిందనే చెప్పాలి. కొత్త కమెడియన్స్ వచ్చిన తర్వాత ఆయన కెరీర్ కాస్త స్లో అయినట్లు అనిపిస్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఇదే విషయం మీద ఆలీ మాట్లాడుతూ.. మంచి సినిమాల్లో భాగమవ్వాలనే ఉద్దేశ్యంతో ఆచితూచి పాత్రలు ఎంచుకుంటున్నట్లుగా తెలిపారు. కథతో పాటుగా తన క్యారెక్టర్, హీరో, డైరెక్టర్ కూడా తనకు చాలా ముఖ్యమని చెప్పారు. ఇప్పుడు "డబుల్ ఇస్మార్ట్" సినిమాలో అలీకి మంచి పాత్ర దొరికినట్లుగా తెలుస్తోంది. పూరీ జగన్నాథ్ ఆయన కోసం రాసిన కామెడీ ట్రాక్ థియేటర్లో బాగా పేలుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కు కమెడియన్ అలీ ఒక సెంటిమెంట్. కెరీర్ ప్రారంభం నుంచీ తన సినిమాల్లో ఆయన కోసం స్పెషల్ కామెడీ ట్రాక్స్ డిజైన్ చేస్తూవస్తున్నారు. కథతో సంబంధం లేకుండా అలీతో కామెడీ క్రియేట్ చేస్తుంటారు. 'ఇడియట్' లో మోటార్ సైకిల్ దొంగగా అలీని చూపించిన పూరీ.. 'అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి' చిత్రంలో హీరో ఫ్రెండ్ అప్పల రాజుగా సెపరేట్ ట్రాక్ రాసి ఒక సాంగ్ కూడా పెట్టారు. పూరీ తీసిన 'శివమణి'లో హీరోతో పాటు ఉండే రజనీకాంత్ పాత్ర ఇచ్చారు అలీకి. 'సూపర్' మూవీలో జాన్ అబ్రహం అనే ఆర్టిస్ట్ పాత్రలో బ్రహ్మానందంతో కలిసి చేసిన కామెడీ అంతా ఇంతా కాదు. 'పోకిరి'లో బిచ్చగాళ్ల సంఘం అధ్యక్షుడిగా అలీ.. బ్రహ్మీతో నడిపించే ట్రాక్ చాలా బాగా పేలింది. 'దేశముదురు' సినిమాలో అలీ కోసం క్రియేట్ చేసిన హిమాలయన్ బాబా పాత్ర భలే వర్కవుట్ అయింది. 'చిరుత'లో నచ్చిమి అంటూ అలీ చేసే హంగామా అంత ఈజీగా ఎవరూ మర్చిపోలేరు. 'బుజ్జిగాడు' మూవీలోనూ సర్పరాజు కాట్రే, బొకాడియా, కుఫ్లీ అంటూ రకరకాల పేర్లతో అలీ పాత్ర అలరిస్తుంది. ఏక్ నిరంజన్, గోలీమార్, నేను నా రాక్షసి, దేవుడు చేసిన మనుషులు, కెమెరామెన్ గంగతో రాంబాబు, ఇద్దరమ్మాయిలతో, హార్ట్ ఎటాక్, టెంపర్, లోఫర్, పైసా వసూల్, లైగర్ వంటి చిత్రాలలో అలీకి మంచి పాత్రాలు ఇచ్చారు పూరీ జగన్నాథ్. ఇప్పుడు 'డబుల్ ఇస్మార్ట్' సినిమాలోనూ సీనియర్ కమెడియన్ కోసం సెపరేట్ కామెడీ ట్రాక్ రాశారు. అమెజాన్ ఫారెస్ట్ లో మాట్లాడుకునే ఒక భాషను కనిపెట్టి మరీ ఈ క్యారెక్టర్‌ను క్రియేట్ చేసినట్లుగా తెలుస్తోంది. అలీ పాత్ర తీరుతెన్నులు, లుక్, గెటప్, భాష అన్నీ విభిన్నంగా ఉంటాయని 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్ తోనే క్లారిటీ వచ్చేసింది. ఈ కామెడీ ట్రాక్ బాగా పండితే ఖచ్చితంగా అలీకి మళ్ళీ మరిన్ని ఆఫర్లు వచ్చి కెరీర్ స్పీడ్ అందుకునే అవకాశం ఉంది. అందులోనూ రాజకీయాలకు పూర్తిగా స్వస్తి పలికారు కాబట్టి, ఇకపై సినిమాల మీదనే ఎక్కువగా ఫోకస్ పెట్టబోతున్నారు. కాకపోతే యంగ్ కమెడియన్స్ నుంచి పోటీని తట్టుకొని అలీ ఎలా ముందుకు సాగుతారో చూడాలి.

# భారత్ ఎదుట రెండు సమస్యలు.. అధిగమిస్తేనే సిరీస్ సమం!





శ్రీలంక చేతిలో సిరీస్ ఓడిపోకుండా ఉండాలంటే భారత్‌కు విజయం తప్పనిసరి. మూడు వన్డేల సిరీస్‌లో ఒక మ్యాచ్ టైగా ముగిసిన సంగతి తెలిసిందే. రెండో వన్డేలో శ్రీలంక విజయం సాధించి 1–0 ఆధిక్యంలోకి వెళ్లింది. భారత్ ఎదుట ప్రస్తుతం రెండు సమస్యలు ఉన్నాయి. వాటిని అధిగమిస్తేనే సిరీస్‌ను సమం చేసే అవకాశం ఉంటుంది. 27 ఏళ్ల తర్వాత శ్రీలంకకు సిరీస్ అప్పగించకుండా ఉండొచ్చు.

మిడిలార్డర్ రాణించాలి..భారత ఓపెనింగ్ అద్భుతంగా ఉంటోంది. కెప్టెన్ రోహిత్ శర్మ వరుసగా రెండు మ్యాచుల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించాడు. ఎప్పుడైతే ఓపెనర్లు పెవిలియన్‌కు చేరుతున్నారో.. అప్పటినుంచి భారత్ తడబాటుకు గురవుతోంది. శ్రీలంక స్పిన్‌ను కాచుకోవడంలో మిడిలార్డర్ ఘోరంగా విఫలమైంది. కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయస్ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. దూబె ఫర్వాలేదు కానీ.. జట్టును గెలించలేకపోతున్నాడు. వీరిలో కనీసం ఇద్దరైనా ఆ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**స్పిన్ ఎటాక్ పెంచాలి..**

కొలంబో మైదానం స్పిన్‌కు సహకారం ఇస్తుందని ఇప్పటికే నిరూపితమైంది. తొలి మ్యాచ్ ముగిసిన తర్వాతైనా.. భారత మేనేజ్‌మెంట్ ఆ దిశగా ఆలోచన చేయాల్సింది. జట్టులో ముగ్గురు స్పిన్నర్లు ఉన్నా అదనంగా మరొకరు ఉంటే బాగుండేదని క్రికెట్ వర్గాలు సూచించాయి. పార్ట్‌టైమ్ బౌలర్లతో బౌలింగ్ చేయిస్తూ కోచ్ గంభీర్ ప్రయోగాలు ఫలించలేదు. మరోవైపు శ్రీలంక మాత్రం స్పిన్‌తోనే భారత్‌ను అడ్డుకొని విజయం సాధించింది. టీమ్‌ఇండియా తరఫున ఒక పేసర్‌ను పక్కనపెట్టి.. రియాన్‌ను ఆడిస్తే స్పిన్నర్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే ఒక బ్యాటర్ ఎక్కువ ఉండటం వల్ల బ్యాటింగ్ విభాగం మరింత బలోపేతం కానుంది.

# 'డియర్ హేటర్స్.. కాస్త ఓపిక పట్టండి': వినేశ్ ఫొగాట్ పాత పోస్ట్ వైరల్



ఏడాదిన్నర పాటు తనపై వచ్చిన విమర్శలకు.. పారిస్ ఒలింపిక్స్‌తో గట్టి సమాధానమిచ్చింది కుస్తీ యోధురాలు వినేశ్ ఫొగాట్ కొంతకాలంగా ఎన్నో గాయాలు, అవమానాలను భరించిన ఆమె.. ఈ విశ్వక్రీడల్లో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా రెజ్లర్‌గా చరిత్ర సృష్టించింది. ఈసందర్భంగా ఒలింపిక్స్‌కు కొన్ని నెలల ముందు విమర్శకులను ఉద్దేశించి ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా వినేశ్ ఫొగాట్ సహా స్టార్ రెజ్లర్లు గతేడాది సుదీర్ఘ ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో ఆమెపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. రెజ్లింగ్‌ను పక్కనబెట్టి రాజకీయాలు చేస్తోందంటూ చాలామంది ఆరోపించారు. వీటికి బదులిస్తూ ఈ ఏడాది మార్చిలో వినేశ్ తన 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. "డియర్ హేటర్స్.. మిమ్మల్ని నివ్వెరపర్చడానికి నా దగ్గర చాలా అస్త్రాలు ఉన్నాయి. కాస్త ఓపిక పట్టండి" అని అందులో ఆమె రాసుకొచ్చింది. ప్రస్తుతం ఒలింపిక్స్‌లో ఆమె ఫైనల్‌కు చేరడంతో ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

**మైదానం నుంచే జవాబు: రాహుల్ ప్రశంసలు**

ఒలింపిక్స్‌లో వినేశ్ ఫైనల్‌కు చేరడంపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఆమెను అభినందిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది. "ప్రపంచంలోనే ముగ్గురు టాప్ రెజ్లర్లను ఒకేరోజు ఓడించిన వినేశ్‌ను చూసి యావత్ భారతావని ఉద్వేగానికి లోనైంది. వినేశ్, ఆమె తోటి క్రీడాకారుల పోరాటాన్ని పట్టించుకోకుండా.. వారి ఉద్దేశాలను, సామర్థ్యాన్ని ప్రశ్నించిన వారికి ఇప్పుడు సమాధానం దొరికింది. ఛాంపియన్ల గుర్తింపు అంటే ఇదే..! మైదానం నుంచే వారు సమాధానామిస్తారు. పారిస్‌లో నీ విజయ దుందుభి దిల్లీ వరకు స్పష్టంగా వినిపిస్తుంది" అంటూ రాహుల్ గాంధీ పరోక్షంగా కేంద్రంపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

**ప్రజాస్వామ్యం అంటే ఇదే: కంగన**

మరోవైపు వినేశ్ విజయంపై భాజపా ఎంపీ కంగనా రనౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. గతంలో వినేశ్ ఫొగాట్ మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేసింది. అయినప్పటికీ ఆమెకు దేశం తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఇచ్చారు. మంచి ట్రైనింగ్, సదుపాయాలను ప్రభుత్వం కల్పించింది. ప్రజాస్వామ్యం అంటే ఇదే. మోదీ గొప్ప నేత" అని కంగనా రాసుకొచ్చారు. పారిస్ క్రీడల్లో మహిళల 50 కేజీల విభాగంలో వినేశ్ ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం రాత్రి జరిగే ఈ పోరులో గెలిస్తే ఈ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణం లభించనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com